ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

3

శనివారం 11 మే 2024



వైసీపీ అధికారంలోకి రాక ముందు.. వాగులు, వంకలు, నదులు ఇసుకతో కళకళలాడేవి. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ఇసుకను ప్రధాన ఆదాయ వనరుగా పెద్దగా ఎంచుకోలేదు. దీంతో ఇసుక నిల్వలు దాదాపు అలాగే ఉండేవి. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చోటామోటా నాయకులతో సహా ప్రధాన నాయకులు సైతం ఇసుక అక్రమ రవాణానే ప్రధాన ఆదాయమార్గంగా మార్చుకున్నారు. దీంతో ఎంతో చరిత్ర ఉన్న నదుల్లో సైతం ఇసుక నిల్వలు హరించుకుపోయాయి. ఇసుక నిల్వలు కరిగిపోయినంత వేగంగా.. నాయకుల జేబులు డబ్బుతో నిండిపోయాయి. ఈ ఐదేళ్లలో జిల్లాలో ఇసుకను అక్రమంగా బెంగళూరుతో పాటు ఇతర రాష్ట్రాలకు తరలించి అధికార పార్టీ నాయకులు వందల కోట్లు సంపాదించారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ ఐదేళ్లలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఈ ఇసుకతో అడ్డదిడ్డంగా సంపాదించిన నాయకులు.. ఇప్పుడు అదే డబ్బుతో ఒక్కో ఓటుకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఓట్ల కొనుగోలు ముమ్మరంగా చేస్తున్నారు.

ఇసుకనూ భోంచేశారు..



పీలేరు పింఛా నదిలో ఇసుకను ఎక్స్‌కవేటర్‌తో తోడుతున్న దృశ్యం (ఫైల్)

- వైసీపీ నేతల ఆదాయ వనరుగా ఇసుక అక్రమ రవాణా
- వంకలు, వాగులు, నదులను చెరపట్టారు
- ఇష్టమొచ్చినట్లు తవ్వి.. జేబులు నింపుకున్నారు...
- గత ప్రభుత్వ హయాంలో నదులన్నీ ఇసుకతో కళకళలాడేవి..
- వైసీపీ ఐదేళ్ల పాలనలో నదులన్నీ లోడేశారు...

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రధానంగా బాహుదా, మాండవ్యా, పింఛా, చెయ్యేరు, పాపాఘ్ని వంటి నదులు ప్రవహిస్తూ ఉన్నాయి. వీటిలో ఇసుక నిల్వలు భారీగా ఉన్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా పలు వాగులు, వంకలు కూడా ఉన్నాయి. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి, రాజంపేట మండలాల్లో ఇసుక నిల్వలు ఉన్నాయి. వీటిని ఆదాయ వనరుగా మార్చుకున్న అధికార పార్టీ నాయకులు గత ఐదేళ్లలో ఎడాపెడా సంపాదించారు. పీలేరు నియోజకవర్గంలో పలువురు అధికార పార్టీ నేతలు గత ఐదేళ్లలో ఇసుకతో బాగా సంపాదించుకున్నారు. ప్రజల సాగు, తాగునీటి అవసరాలకు ముఖ్యమైన పింఛా, బాహుదా, గార్గేయ నదుల పరీవాహక ప్రాంతాలలో అక్రమ ఇసుక వ్యాపారానికి తెరదీశారు. అధికారులు, సామాన్య ప్రజల కళ్లు కప్పేందుకు జగనన్న కాలనీ లబ్ధిదారుల ముసుగులో రాత్రీ, పగలు తేడా లేకుండా ఇసుక తవ్వేశారు. ఇసుక అమ్మకాలలో వస్తున్న లాభాలను చూసి కొంతమంది పెద్ద స్థాయి నాయకులు సైతం తమకు అయిన వారిని ఆ పనిలో దింపడం, లేక ఇప్పటికే ఉన్న వారి దగ్గర మామూళ్లు వసూలు చేసుకున్నారు. దీంతో అక్రమ ఇసుక వ్యాపారం పీలేరు నియోజకవర్గంలో మూడు జేసీబీలు, ఆరు ట్రాక్టర్లుగా వర్ధిల్లింది. నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, కేవీపల్లె, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల్లోని నదులకు గర్భశోకం మిగిల్చింది. పీలేరు మండలంలో అధికారికంగా ఇసుక రీచ్ లేకున్నా అనధికార డంప్‌ల ద్వారా ప్రతిరోజూ వందలాది ట్రాక్టర్లతో ఇసుక వ్యాపారం సాగింది. ఇసుక నాణ్యతను బట్టి ఆయా గ్రామాల్లోని అధికార పార్టీ నేతలు ఒక ట్రాక్టరు ఇసుకకు రూ.వేయి నుంచి రూ.1200 వసూలు చేశారు. తమకు కప్పం చెల్లించని ట్రాక్టర్ల యజమానులకు ఇసుక ఇవ్వకుండా వేధించడమే కాకుండా ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం కూడా సాగించారు. గూడరేవుపల్లె, డొడ్డిపల్లె పంచాయతీ శివరామాపురం, బాలంవారిపల్లె పంచాయతీల్లో కొంతమంది అధికార పార్టీ నేతల నదిలోని ప్రాంతాల్లో సైతం హద్దులు గీసుకుని ఒకరి హద్దుల్లోకి మరొకరు రాకుండా ఒప్పందాలు సైతం చేసుకుని 'సామరస్యం'గా వ్యాపారం సాగించుకున్నారు.



పీలేరు నియోజకవర్గంలో పింఛా నదిలో ఏర్పడ్డ భారీ గోతులు

యథేచ్ఛగా తవ్వకాలు

ఇసుక తవ్వకాలపై ప్రభుత్వ నిబంధనలు ఉన్నా ఇసుకాసురులు వాటిని ఏమాత్రం పట్టించుకోలేదు. పోలీసులు, రెవెన్యూ అధికారులు, సెబ్ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించడంతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. చెక్ డ్యాంలకు అత్యంత సమీపంలో సైతం తవ్వకాలు చేస్తూ వాటి మనుగడను ప్రమాదంలో పడేస్తున్నారు. ఇసుక బాగా లభించే ప్రాంతాల్లో పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నా పట్టించుకోవడం లేదు. కలికిరి మండలం మహల్, పారపట్ల, మేడికుర్తి గ్రామాల ప్రజలు అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా తమ బోర్లు ఎండిపోతున్నాయని, నదిలో ఏర్పడుతున్న గోతుల్లో తమ పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని పలుమార్లు ధర్నాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేదు. పీలేరు మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలో గతంలో ఇసుక అక్రమ రవాణాకు కొంతమంది అధికార పార్టీ నేతలు ఏకంగా నదిలోనే రోడ్డు వేసుకున్నారు. వాల్మీకిపురం మండలంలోని నదీ పరీవాహక ప్రాంతాల నుంచి మదనపల్లె, బెంగళూరు పట్టణాలకు యథేచ్ఛగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నా, ట్రాక్టర్లు, టిప్పర్లు అధికారుల కళ్ల ముందే తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడు లేడు. తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట, పీటీఎం మండలాల్లో పాపాఘ్ని నది నుంచి రోజుకు వందలాది టిప్పర్లు బెంగళూరుకు తరలివెళ్లాయి.

రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం, రాయచోటి మండలాల్లో బాహుదా నదిలో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిపారు. పలువురు స్థానిక నాయకులు కేవలం ఇసుకను తోలుకునేందుకే.. కొత్తగా ట్రాక్టర్లను తెచ్చుకున్నారంటే అక్రమ రవాణా ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. వీరబల్లి మండలంలోనూ ఇదే పరిస్థితి. సుండుపల్లె మండలంలో బాహుదా నదిలో రేయింబళ్లు ఇసుకను అక్రమంగా తరలించారు. రాజంపేట నియోజకవర్గంలోని బాలరాచపల్లె ఇసుక రీచ్‌లో అక్రమంగా వేల టిప్పర్ల ఇసుకను తరలించారు. ఈ నదిలో అక్రమార్కులు ఏకంగా రోడ్డును కూడా వేసుకున్నారు.

నదులకు కడుపు కోత..

జిల్లాలోని పలు నదులకు అధికార పార్టీ నాయకులు కడుపు కోతను మిగిల్చారు. బాహుదా, పింఛా, పాపాఘ్ని, మాండవ్య, చెయ్యేరు వంటి నదులు ఇందులో ప్రముఖంగా ఉన్నాయి. పాపాఘ్ని నదిలో జరిగిన ఇసుక అక్రమ రవాణా అరాచకాన్ని ఒకసారి పరిశీలిస్తే.. కర్నాటక సరిహద్దులో మొదలై తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోట, పీటీఎం మండలాల గుండా పాపాఘ్నిని ఇసుక తోడేళ్లు గత ఐదేళ్లలో పూర్తిగా కబళించాయి. ఈ ఐదేళ్ల కాలంలో మూడు కిలోమీటర్ల పరిధిలోని పాపాఘ్నిని గుంతలు, గోతుల మయం చేశారు. యంత్రాలతో యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టి ఏపీతో పాటు బెంగళూరుకు టిప్పర్లతో తరలించి పెద్దలు సొమ్ము చేసుకున్నారు. అభివృద్ధి పనులు, జగనన్న కాలనీల పేరుతో పెద్దిరెడ్డి కుటుంబం ఈ ఐదేళ్లలో సుమారు రూ.300 కోట్ల మేర విలువ చేసే ఇసుకను తినేశారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా వీరిని ఎదిరించే నేతలు లేకపోవడంతో రెవెన్యూ, పోలీసుల అండతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కానిచ్చేశారు. ఈ అక్రమ రవాణాను ఎవరైనా ప్రశ్నించినా అడ్డుకున్నా.. వారిపై అధికార బలంతో అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టించారు. ఎదురు తిరిగిన వారిపై దాడులు, దౌర్జన్యాలు కూడా చేశారు. బి.కొత్తకోట వాగు, పీటీఎం మండలంలోని మల్లెల, అంకిరెడ్డిపల్లె, సదుం గ్రామాల వద్ద ఇసుకను తోలడంతో అక్కడ నిర్మించిన మూడు బ్రిడ్జీలు కూడా అడపాదడపా కురిసిన వర్షాలకు కొట్టుకుపోయాయి. అక్కడ తాత్కాలిక నిర్మాణాలే తప్ప ఇప్పటికీ శాశ్వత నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో స్థానికులు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



బాహుదానది

పట్టించుకోని అధికారులు

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎస్ఈబీ, రెవెన్యూ, పోలీసు శాఖలకు బాధ్యత అప్పగించింది. అయితే ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. ఎస్ఈబీ అధికారులు అక్రమ సారాపై వ్యవహరించినంత కఠినంగా ఇసుక అక్రమ రవాణాపై దృష్టి పెట్టలేదు. అంతేకాకుండా ఇసుక అక్రమ రవాణాపై ఎవరైనా అధికారులకు సమాచారం అందిస్తే తిరిగి ఆ సమాచారాన్ని అక్రమార్కులకు చేరవేస్తున్నారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. సమాచారాన్ని గోప్యంగా ఉంచాల్సిన అధికారులు తిరిగి అక్రమార్కులకు చేరవేస్తుంటే ఏంచేయగలమని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్



రాబోయే మూడు రోజులు చాలా కీలకం

- పక్కా ప్రణాళికతో ఎన్నికలను విజయవంతం చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 10: రాబోయే మూడు రోజులు చాలా కీలకమని, పక్కా ప్రణాళిక, పటిష్టమైన సూక్ష్మ కార్యాచరణతో ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ ఎన్నికల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, సెక్టోరల్ అధికారులు, విద్యుత్, వైద్య శాఖాధికారులు తదితరులతో మే 13న పోలింగ్ సందర్భంగా వివిధ అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లు, కార్యాచరణ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించడంతో పాటు ఆయా ప్రక్రియలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం రాబోయే మూడు రోజులు ఎంతో కీలకమని, 72 గంటల ప్రోటోకాల్ ప్రకారం నిఘా, ప్రవర్తన నియమావళి ఒక బృందంలా పని చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, పోలీసులు 72 గంటల ప్రోటోకాల్ అమలులో కీలకంగా వ్యవహరించాలన్నారు. మే 11 సాయంత్రం 6 గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ఉంటుందని, 48 గంటల ముందుగా అన్ని లాడ్జీలు, కల్యాణమండపాలు, హోటల్స్, పబ్లిక్ గుమికూడే ప్రదేశాల్లో పోలీసులతో కలిసి ఎంపీడీవోలు స్వయంగా తనిఖీలు చేసి నియోజకవర్గం వెలుపల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల కార్యకర్తలు, ఇతర ప్రచార కార్యకర్తలు, ఓటర్లు కాని వారు ఉండకుండా స్వయంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, పోలీసు చెక్‌పోస్టులను తనిఖీ చేయాలన్నారు. ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌వో సత్యనారాయణరావు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐవీ సెట్‌లు లేక రోగుల అవస్థలు

- 190 మందికిపైగా ఇన్‌పేషెంట్ల చేరిక
- బ్యాండేజి క్లాత్, కాటన్ కూడా లేని పరిస్థితి

మదనపల్లె టౌన్, మే 10: మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు సెలైన్ ఎక్కించే ఐవీ సెట్లు, గాయాలకు కట్టుకట్టే బ్యాండేజి క్లాత్, పత్తి, మందుల కొరత కారణంగా రోగులు అవస్థలు పడుతున్నారు. అత్యవసర చికిత్సకు వచ్చే రోగులకు ఐవీసెట్లు లేక, బయట మందుల దుకాణంలో కొనుగోలు చేయలేక సరైన చికిత్స అందక రోగుల ప్రాణాల మీదికి వస్తోంది. మదనపల్లె ప్రభుత్వాస్పత్రి 100 పడకల స్థాయి నుంచి మెడికల్ కాలేజికి అనుసంధానంగా జనరల్ ఆస్పత్రి స్థాయి పెంచేందుకు ఇటీవల కొత్త భవనాలు, 400 పడకలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజి ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు, జనరల్ ఆస్పత్రికి సూపరింటెండెంట్, వైద్యులు నియమితులయ్యారు. ఈ క్రమంలో నిత్యం 100 పడకలకు సరిపడే రోగుల స్థాయికి మించి 190 మంది ఇన్‌పేషెంట్లు ఆస్పత్రిలో చేరుతున్నారు. దీంతో రోగులకు చికిత్స అందించడంలో ప్రధానమైన ఐవీ సెట్లు, బ్యాండేజి క్లాత్, పత్తి, మందులు కొరత ఏర్పడుతోంది.




ఐవీసెట్ లేక చికిత్స అందక అపస్మారక స్థితిలో ఉన్న నాగరత్నమ్మ

ఐవీ సెట్ లేక నాగరత్నమ్మ పరిస్థితి విషమం

మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ ఎనుములవారిపల్లెకు చెందిన కృష్ణప్ప భార్య నాగరత్నమ్మ(60) గురువారం సాయంత్రం వడదెబ్బ తగిలి స్పృహ కోల్పోయింది. కుటుంబీకులు ఆమెను మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో చేర్చగా ఆమెకు చికిత్స చేసేందుకు సెలైన్ ఎక్కించేందుకు ఐవీ సెట్‌లు లేవు. దీంతో వైద్యులు అందుబాటులో ఉన్న మందులతో చికిత్స చేశారు. దీంతో నాగరత్నమ్మ పరిస్థితి విషమించింది. విషయం తెలుసుకున్న మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు యమలా సుదర్శనం శుక్రవారం ప్రభుత్వాస్పత్రికి చేరుకుని రోగి పరిస్థితిపై జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎంఎస్ రాజుకు వివరించారు.

కేవలం ఐవీసెట్ లేని కారణంగా నాగరత్నమ్మకు సరైన సమయంలో చికిత్స అందలేదని వాపోయారు. దీనిపై ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి మాట్లాడుతూ పరిమితికి మించి ఇన్‌పేషెంట్లు చేరుతుండటంతో ఐవీ సెట్లు వినియోగం ఎక్కువగా ఉందని, దీని వలన కొరత వస్తోందన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఐవీ సెట్లు, ఇతర మందులు సకాలంలో వచ్చేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

భూరక్షణ కాదు.. భూభక్షణ చట్టం



- జనం ఆస్తులకు జగన్ గండం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ముప్పు
- తప్పుల తడకగా భూముల రీసర్వే

వారసత్వ ఆస్తులుండవు..



సీఎం జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల ఆస్తులను హరించేదిశగా ఉంది. ఈ చట్టం వల్ల ఒకరి ఆస్తిని వారికి తెలియకుండా మరొకరు ఆక్రమించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఆ ఆస్తిదారుడు రెండేళ్లలోపు తనదని రుజువు చేసుకోవడానికి గడువు ఉంటుంది. ఈ తర్వాత అతను చేసేదేమీ ఉండదు. అంతటి ప్రమాదకరమైన చట్టాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చింది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకుని వ్యతిరేకించాలి.

- చంగల్‌రాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు

ఆస్తులకు రక్షణ కరువు..



ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది. ప్రజలు తమ అవసరాలకు ఆస్తులను తాకట్టు పెట్టే వీలుండదు. అధికార పార్టీ నాయకులు ఇప్పటికే పట్టాలు ఉన్న భూములకే నకిలీలు తయారు చేసి పలుచోట్ల భూదందాలకు పాల్పడుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ఒరిజినల్ ధ్రువపత్రాలు యజమానుల వద్ద ఉండవు. భూపందేరాలకు అడ్డే లేకుండా పోతుంది.

- పెద్దనాగరాజునాయక్, మాజీ సొసైటీ మెంబర్, మాచిరెడ్డిగారిపల్లె

సుండుపల్లె, మే 10: జగన్ సర్కార్ తీసుకొచ్చిన ఏపీ భూమి యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) వల్ల రైతుల భూములు, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు. భూయాజమాన్య హక్కులను తేల్చే అధికారాన్ని సివిల్ కోర్టుల పరిధి నుంచి తొలగించి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌వో), ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అధికారులకు (ఎల్టీఏవో) అప్పగించినప్పుడే ప్రజల స్థిరాస్తులకు ప్రమాదం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన చట్టం వల్ల మన భూములు పరులపాలు కావొచ్చు. నా ఆస్తి పత్రాలు నా దగ్గర భద్రంగా ఉన్నాయని భావిస్తే పొరపాటే. అన్నదాతలు, ప్రజలు మేలుకోకపోతే భవిష్యత్తులో భూవివాదాలను ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉంది. దేశంలో ఎక్కడా అమలులో లేని భూయాజమాన్య హక్కుల చట్టాన్ని సీఎం జగన్ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే వివాదాస్పద భూములను వైసీపీ నేతలు చక్కబెట్టేశారు. ప్రభుత్వ, దేవదాయ భూముల రికార్డులు తారుమారు చేసి మరీ సొంతం చేసుకున్నారు. అసైన్డ్ భూములను ఆక్రమించుకున్నారు.

కొత్త చట్టంతో చిక్కులే..

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను గత ఏడాది అక్టోబరు నుంచే అమల్లోకి తెచ్చారు. ఈ చట్టంతో భూయజమానులు, కొనుగోలుదారులు తమ భూములపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. భూవివాదాలను కోర్టులను కాదని ప్రభుత్వం నియమించే టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌వో), ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అధికారుల (ఎల్టీవో) దగ్గరే తేల్చుకోవాలి. ఇక్కడే అధికార పార్టీ నేతలు తమ ప్రతాపాన్ని చూపించడానికి అవకాశం ఉంది. అధికారులు ఎలాగూ తాము సిఫార్సు చేసిన వారే నియమితులవుతున్నారు కాబట్టి భూవివాదాల్లో వారికి కావాల్సినట్లే పనిచేస్తారని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఎవరిదైనా భూమి వివాదంలో చిక్కుకుంటే దానిపై కోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను 15 రోజుల్లోగా టీఆర్ దగ్గర సమర్పించాల్సి ఉంటుంది. లేకపోతే ఆ కోర్టు ఉత్తర్వులను కూడా లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం లేదనే క్లాజ్ అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. న్యాయస్థానాలు చేయాల్సిన పని జిల్లాకో ట్రైబ్యునల్‌తో చేయాలని చూడటం సాధ్యమయ్యే పనేనా. తరతరాలుగా మీ పేరుతో ఉన్న భూమిని తనదంటూ ఎవరైనా ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఆ భూమిని వివాదంలో పెట్టేస్తారు. రెండేళ్లలో మీరు ఆ భూవివాదంపై స్పందించకపోతే అవతలి వ్యక్తి పేరున భూమిని రాసేయొచ్చని చట్టంలో పొందుపర్చడం భూయజమానులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తరచూ మన భూములు మన చేతుల్లోనే ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాల్సి ఉంటుంది.

మూడు ప్రధాన వ్యవస్థలు మూలన పడతాయి..



ల్యాండ్ టైటిలింగ్ చట్టం వల్ల రెవెన్యూ, రిజిస్ట్రేషన్, న్యాయవ్యవస్థలు మూలన పడతాయి. సామాన్య ప్రజల నుంచి మధ్య తరగతి కుటుంబాల వరకు ఇబ్బందులు పడే పరిస్థితులొస్తాయి. ఈ చట్టం అమల్లోకి వస్తే భూయజమాని తన భూమిని విక్రయించుకోవాలన్నా, రెవెన్యూ శాఖ నుంచి పట్టాదారు పాస్ పుస్తకం తీసుకోవాలన్నా, న్యాయస్థానంలో అపీల్ చేయాలన్నా ప్రత్యేక అధికారి నుంచి ఎటువంటి అభ్యంతరం లేదని అధికార పార్టీ ద్వారా నియమితులైన అధికారి ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి. ఇది వందశాతం జరిగే పనికాదు. ఆడపిల్లకు పెళ్లి చేసి పసుపు, కుంకుమ కింద తల్లిదండ్రులు ఇచ్చిన పొలం కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే ఆ ఆడపిల్ల రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం లేదు. జగన్‌రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం శోచనీయం. కూటమి అధికారంలోకి రాగానే రెండో సంతకం ఈ చట్టం రద్దుపై పెట్టనున్నారని చెప్పడం సంతోషం.

- రెడ్డెయ్య, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి

వివాదాలకు అవకాశం..



ఈ చట్టంతో కుటుంబాలు, పక్క రైతులతో గొడవలు వస్తాయి. రైతుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులు ఉంటారు. ఈ చట్టంతో సరిహద్దు కొలతల్లో చిన్న చిన్న వివాదాలు రావడంతో మనస్పర్థలు పెరిగిపోతాయి. ఇలాంటి చట్టాలను స్వాగతించడం దారుణం.

- అమ్మునాయక్, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత

ఎమ్మెల్యే కొరముట్లకు చేదు అనుభవం

- మా గ్రామానికి రావద్దు
- ప్రచారాన్ని అడ్డుకున్న మైసూరివారిపల్లె వాసులు

రైల్వేకోడూరు (రూరల్) మే 10: నియోజకవర్గంలోని మైసూరివారిపల్లె పంచాయతీ కేంద్రంలో శుక్రవారం రాత్రి ప్రచారానికి వెళ్లిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులుకు చేదు అనుభవం ఎదురైంది. గ్రామంలో వైసీపీ కార్యకర్తలు భారీ శబ్దాలతో బైకు ర్యాలీలు నిర్వహిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామంలో ప్రచారం చేయవద్దు అంటూ గ్రామస్తులందరూ కొరముట్ల శ్రీనివాసులును చుట్టుముట్టారు. వైసీపీ ప్రచార రథాన్ని ధ్వంసం చేశారు. దీంతో మైసూరివారిపల్లి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి ఎమ్మెల్యేని అక్కడి నుంచి పంపించివేయడంతో వివాదం సద్దుమణిగింది.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతులకు ఉరితాడే..

- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు
- అన్ని మండలాల్లో ముమ్మరంగా ప్రచారం

పెనగలూరు: ముఖ్యమంత్రి జగన్ అమలులోకి తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతులకు ఉరితాడు లాంటిదని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని ముద్రపల్లిలో సమావేశంలో అయిన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్ రెడ్డి రైతులకు అన్ని విధాల నష్టం కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చారన్నారు. దీంతో రైతులందరికీ తీవ్రమైన నష్టం కలుగుతున్నారు. జగన్ పార్టీ నేతలు కూడా ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు హేమాంబరధర రావు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నందవరం అజయ్ బాబు, జిల్లా రైతు అధ్యక్షుడు పి.కృష్ణనాయుడు, అనంతంపల్లి మాజీ సర్పంచ్ శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు: రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు శుక్రవారం జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌తో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కడిమేవారిపల్లె, ముద్రపల్లి, గోవిందంపల్లి, లక్ష్మిపురం, ఎగువపల్లి, హరిజనవాడ, పొందలూరు హరిజనవాడ, కోమంతరాజుపురం హరిజనవాడ, కూడప అరుంధతివాడ, పెనగలూరులో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం చేశారు. జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొత్త బాలకృష్ణ, కార్యదర్శి సుదర్శన్ నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు రాంప్రసాద్ నాయుడు. నియోజకవర్గ కార్యదర్శి ధనయ్య, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి మురళి, క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.రవికుమార్, ఎస్సీ సెల్ నాయకుడు కొరముట్ల వెంకటసుబ్బయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కే.వెంకటయ్య ముదిరాజ్ సంఘం నేత ఎం.యానాదయ్య, మండల నాయకులు కస్తూరి శివ సుధాకర్ నాయుడు, జయరామయ్య, పి. కృష్ణనాయుడు, కమతం జయరామయ్య, గాణల శంకరయ్య, ధనుంజయ నాయుడు. జి.మహేంద్ర కే. కళా చంద్ర, ఎస్.వెంకటేశ్వర రెడ్డి, జి.రెడ్డయ్య, డి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో కూటమి దూకుడు...

రైల్వేకోడూరు(రూరల్): మండలంలోని కే.బుడుగుంటపల్లె గ్రామ పంచాయతీలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు సుడిగాలి పర్యటన చేపట్టారు. ఉమ్మడి కూటమి అభ్యర్థులు అరవ శ్రీధర్ గాజు గ్లాసు గుర్తు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నాలుగురితో వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడం మన లక్ష్యం అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు పుల్లెల రమేష్, సిద్ధేశ్వర, సుకుమార్ రెడ్డి, ముక్కర శంకరయ్య పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి....

ఓబులవారిపల్లె: ఎన్డీఏ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు రవీంద్ర నాయుడు, పయ్యావుల కోటేశ్వరరావు, తొండపు ఈశ్వర్ నాయుడు, మడుపూరు సుబ్రహ్మణ్యం నాయుడు, నాగినేని రమేష్ నాయుడు, ఓరుగుంట ధర్మతేజ, కంచర్ల శ్రీనివాసులు నాయుడు



ప్రచారంలో పంతగాని, అభ్యర్థి అరవ శ్రీధర్

శుక్రవారం మండలంలోని చిన్నఓరంపాడు, కమ్మపల్లె, హరిజనవాడ, అయ్యలరాజుపల్లె, హరిజనవాడ, వడ్డిపల్లి, త్యాగరాజు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ నమూనాతో ప్రజలకు అవగాహన కల్పించారు. గాజు గ్లాసు గుర్తు, కమలం గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తొండపు నవీన్ నాయుడు, ముమ్మినేని శివకుమార్ నాయుడు, కర్ణం సురేష్ నాయుడు, రాజారెడ్డి, శివారెడ్డి, వేమన నవీన్ నాయుడు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం: పంతగాని

రైల్వేకోడూరు(రూరల్): చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే తమ ప్రథమ కర్తవ్యం అని రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌తో కలసి శుక్రవారం పెనగలూరు మండలంలోని రేగుంటపల్లిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో ఎన్డీఏ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు.

ప్రచారానికి అన్ని వర్గాల మద్దతు

పుల్లంపేట: పట్టణంలో ఎన్డీఏ నేతల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది. జనసేన నేత, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నూకన రమేష్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, జనసేన సమన్వయకర్త శ్రీనివాసరాజు, ముక్కా శిరీష రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గాజు గ్లాసు , కమలం గుర్తులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాపర్ల చంద్రశేఖర్ నాయుడు, పి. కృష్ణమ నాయుడు, జయరామకృష్ణ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ నాయు డు, జనసేన నాయకులు ప్రసాద్, శ్రీనివాసులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసులు, గండికోట రామకృష్ణయ్య, గాంధీ, శంకర రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి

చిట్వేలి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది రాష్ట్రం అభివృద్ధి జరిగి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, ముక్కా సాయి వికాస్‌రెడ్డి అన్నారు. నగిరిపాడు పంచాయతీలోని వెంకటరాజపల్లి గొల్లపల్లి మండల అధ్యక్షులు కేకే చౌదరి నగిరిపాడు సీనియర్ నాయకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంచుతూ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ గాజు గ్లాసు గుర్తు, కమలం గుర్తులకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, రామాంజనేయులు, ఏదోటి రాజశేఖర్, ప్రవీణ్, నవీన్, ఆకేపాటి వెంకటరెడ్డి, మాధవయ్య గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, మహిళా నేతలు ఉమాదేవి, మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త, గుత్తి నరసింహ, నాగార్జున, మాదాసు నరసింహ, బాపూజీ, వెంకట్ రాజ్‌పల్లి, గొల్లపల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కస్తూరి

అధికారంలోకి వస్తాం: ముక్కా వరలక్ష్మి

చిట్వేలి, మే 10: రాష్ట్రంలో మనం అధికారంలోకి వస్తాం మెజారిటీతో గెలుస్తామని ముక్కా రూపానంద రెడ్డి ముక్కా వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చిట్వేలిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం ఎన్ని వ్యూహాలు పన్నినా నియోజకవర్గలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారన్నారు. గాజు గ్లాసు గుర్తు, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల టీడీపీ అధ్యక్షుడు కేకే చౌదరి, సీనియర్ నాయకులు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, వెంకటేష్‌రాజు, ఏదోటి రాజా, లాయర్ బాలాజీ, మాదాసు నరసింహ,ప్రవీణ్, నవీన్, ఆకేపాటి వెంకటరెడ్డి, మాధవయ్య గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, మహిళా నేతలు ఉమాదేవి, మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త, గుత్తి నరసింహ, నాగార్జున, మాదాసు నరసింహ, బాపూజీ, వెంకట్ రాజ్‌పల్లి పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

రైల్వేకోడూరు: కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రైల్వేకోడూరు జనసేన సీనియర్ నాయకుడు గంధంశెట్టి దినకర్‌బాబు తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు ఖాయమని తెలిపారు. ప్రజలు కూటమి వైపు ఉన్నారన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిన ప్రభుత్వాన్ని రూపు మాపి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తామన్నారు. ప్రజలు వైసీపీ మాయలో పడకుండా కూటమికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు యద్దల అనంతరాయులు, నల్లంశెట్టి కిషోర్, మాదం సుబ్రహ్మణ్యం, పీఎస్ రాయుడుయాదవ్, సాయిదినేష్, సునీత, సంధ్య, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



కేబుడుగుంటపల్లెలో ప్రచారంలో కస్తూరి



ఓబులవారిపల్లెలో ప్రచారం చేస్తున్న ఎన్డీఏ నాయకులు



పుల్లంపేటలో ప్రచారం చేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి



చిట్వేలి: ముక్కా వరలక్ష్మి ఉమ్మడి కూటమి నేతల ర్యాలీ



రైల్వేకోడూరు: మీడియా సమావేశం లో మాట్లాడుతున్న దినకర్‌బాబు

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

- బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజంపేట, మే 10 : రాష్ట్రంలో ప్రచార పర్వం పూర్తైందని, ఎక్కడ చూసినా ప్రజలు ఎన్‌డీఏ అభ్యర్థులకు నీరాజనాలు పలుకుతున్నారని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, కేంద్రంలో నరేంద్రమోదీ అధికారం చేపట్టడం ఖాయమైందని బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట మండలం మందరం రాచపల్లెలో టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట పార్లమెంటు బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్‌తో కలిసి ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పలువురికి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు రాజకీయాలకు ఇక తెరపడినట్లేనన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పి ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు నరకం చూపించారన్నారు. దౌర్జన్యాలు, ఇసుక దోపిడీ, ల్యాండ్ మాఫియాలు, మద్యం మాఫియా ఇలా రాష్ట్రాన్ని మాఫియా రాజ్యంగా మార్చివేశారన్నారు. నిత్యావసర ధరలను పెంచి ప్రజలను దోపిడీ చేశారన్నారు. జగన్ తరువాత రాష్ట్రాన్ని లూటీ చేసిన ఘన రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికే దక్కుతుందన్నారు. పుంగనూరుతో పాటు అన్ని ప్రాంతాలలో దౌర్జన్యాలు, దమనకాండతో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ అడ్డుగోలుగా గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వారి ఆటలు సాగకుండా ప్రజలు ఓటు అనే ఆయుధంతో చిత్తుచిత్తుగా వైసీపీని ఓడించాలన్నారు. సుగవాసి



ప్రసంగిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్

ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పరిపాలనదక్షుడు, మేధావి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే ఆయన కేంద్రమంత్రి అవుతారని, రాజంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతారన్నారు. తమ సోదరుడు సుగవాసి బాల సుబ్రమణ్యంను గెలిపిస్తే ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతారన్నారు. రాజంపేట బీజేపీ పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు, జనసేన పార్టీ పార్లమెంటు నాయకులు శ్రీనివాసరాజు, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, ప్రతాప్‌రాజు, నందలూరు మండల మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెల శ్రీవాణి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, టీడీపీ మహిళా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, రాజంపేట పార్లమెంటు టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు వాణి, మైనారిటీ నాయకులు షబ్బీర్ తదితరులు ప్రసంగిస్తూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడును గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు.

రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధిగా మేడా విజయశేఖర్‌రెడ్డి

రాజంపేట, మే 10: రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధిగా మేడా విజయశేఖర్‌రెడ్డి (పెద్దబాబు)ని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో చురుగ్గా ప్రచారం చేస్తున్న మేడా విజయశేఖర్‌రెడ్డి సేవలను వినియోగించుకోవాలని టీడీపీ భావించడంతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఆయన టీడీపీ తరపున ఎమ్మెల్యే టికెట్టు ఆశించారు. టికెట్టు రాకపోయినా టీడీపీ తరపున విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల యువగళం సభకు రాజంపేటకు వచ్చి నారా లోకేష్ మేడా విజయశేఖర్‌రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడారు. రాజంపేటలో టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో



మేడా విజయశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న అభిమానులు

టీడీపీ అధికారం చేపట్టడం తథ్యమని రాజంపేటలో టీడీపీ ఎమ్మెల్యే మేడా అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం భారీ మెజారిటీతో గెలుపొందుతారని,ఎంపీ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మేడా విజయశేఖర్‌రెడ్డిని ఆయన అభిమానులు ఘనంగా సత్కరించారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. రుణం తీర్చుకుంటా..

- టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, మే 10: మండల వాసిగా.. మీలో ఒక్కడిగా ఒక్క అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటా. నా కుటుంబ సభ్యుల్లా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా అంటూ శుక్రవారం చిన్నమండెం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మండల ప్రజలనుద్దేశించి రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రసంగించారు. బలిజపల్లె నుంచి బస్టాండు మీదుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. 20 ఏళ్ల తర్వాత చంద్రబాబునాయుడు ప్రజలకు సేవ చేసే అవకాశం తమ కుటుంబానికి కల్పించారని, 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని, రాయచోటి ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే చిన్నమండెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఆయన మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అడుగడుగునా అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు తప్ప చేసిందేమీ లేదని, మరోమారు వైసీపీకి ఓటు వేస్తే, తాతలు సంపాదించిన భూములను సైతం గుంజుకుంటారన్నారు. ఎన్డీఏ అభ్యర్థులను అత్యంత భారీ మెజార్టీతో ఓటు వేసి వేయించి గెలిపిస్తేనే రాష్ట్ర భవిష్యత్, యువత భవిష్యత్ బాగుంటుందన్నారు. టీడీపీ గెలిస్తేనే సూపర్ సిక్స్ పథకాలు అమలవుతాయన్నారు. ఈ ర్యాలీలో స్వచ్ఛందం గా విచ్చేసిన జన సముదాయాన్ని, వారి కళ్లల్లో ఆనందం చూస్తుంటే టీడీపీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

చంద్రబాబునాయుడు సీఎం అయితేనే..

లక్కిరెడ్డిపల్లె: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ, మదరలు సౌమ్యరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరారెడ్డిగారిపల్లె, దప్పేపల్లె, హరిజనవాడ, జాండ్రపల్లె, కొండవాండ్లపల్లె, మల్లూరువాండ్లపల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 15 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రోడ్లు సరిగా లేక పోవడంతో లక్కిరెడ్డి పల్లె, రామాపురం మండలాల్లో పల్లెలకు వెళ్లాలంటే ప్రాణం మీద కు వస్తోందన్నారు. రాష్ట్రం మొత్తం మీద రోడ్ల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాజంపేట పార్లమెంటు యూత్ ప్రెసిడెంట్ తోపిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, జిల్లా నిరుద్యోగ సంఘం కన్వీనర్ మచ్చ అంకన్న, ఓబులేసు, జయరాంరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గంగయ్య, ప్రవీణ్‌రెడ్డి, భూషణంరెడ్డి, చంద్రశేఖర్, ఆదిరెడ్డెయ్య, రమేష్, మహేశ్ ,నాగిరెడ్డి, చలపతినాయుడు, ఓబులేసు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

140 స్థానాల్లో టీడీపీ..

రామాపురం: తెలుగుదేశం పార్టీ 140 స్థానాలు విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లెలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి సూపర్ 6 పథకాలను వివరించారు. ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డిని సైకిల్ గుర్తుకు, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాయచోటిలో రాంప్రసాద్‌రెడ్డి 20 వేల మెజార్టీతో సాధిస్తారన్నారు. మండల మైనార్టీ నాయకుడు ఎస్. మహబూబ్‌బాషా, రమణయాదవ్, అన్నయ్య, ధనుంజయ, కదిరప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

రాయచోటిటౌన్: రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామంలో 20 కుటుంబాలతో పాలు పలువురు వైసీపీ నాయకులు శుక్రవారం టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శిబ్యాల గ్రామస్తులు మాట్లాడుతూ రాముడు అన్న పేదల మనిషి అని, ఆయన పేదల కోసమే పనిచేస్తాడన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నకు అండగా ఉండేందుకే టీడీపీలో చేరామని గ్రామస్తుల పేర్కొన్నారు. అనంతరం మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బోడిరెడ్డి వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జయరామరాజు, మాజీ సర్పంచ్ జిలానీబాషా తదితర గ్రామ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పెయింటింగ్ కార్మికుల మద్దతు

లక్కిరెడ్డిపల్లో; మండిపల్లె రామ్‌ప్రసాదురెడ్డికి అండగా ఉంటామని వరసిద్ధివినాయక పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు సుధాకర్ ఉపాధ్యక్షుడు భాస్కర్ ప్రకటించారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమన్నారు. రాయచోటి నియోజకవర్గంలో పెయింటర్లకు సంబంధించి70 కుటుంబాలున్నాయని, తామంతా రాముని వెంట నడుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీనాయక్, మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటరామరాజు, సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు



దప్పేపల్లెలో హరితమ్మ, సౌమ్యరెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



ఉపాధి కూలీలను ఓట్లు అడుగుతున్న మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



శిబ్యాల కస్పాలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల దృష్టి

రైల్వేకోడూరు, మే 10: నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత ఎన్నికల్లో ఎక్కడెక్కడ గొడవలు జరిగాయో అక్కడ ఆరా తీస్తున్నారు. రైల్వేకోడూరు మండలంలో లక్ష్మీగారిపల్లె, శెట్టిగుంట, ఉప్పరపల్లె, గంగురాజుపోడు, అనంతరాజు పేట, ఉర్లగట్టుపోడు, కె.బుడుగుంటపల్లె, వీపీఆర్ కండ్రిక, వీవీ కండ్రిక, తిమ్మిశెట్టిపల్లె, రెడ్డివారిపల్లె, మైసూరివారి పల్లె, రాఘవరాజపురం, ఓబనపల్లె తదితర గ్రామాలు, చిట్వేలి మండలంలో పోశ్లోపల్లి, కే. కందులవారిపల్లె, చిట్వేలి టౌన్, రాజుగుంట, పుల్లంపేట మండలంలో టి. బలిజపల్లె, వత్తలూరు, మల్లెంవారిపల్లె, రంగపల్లెవడ్డిపల్లె, అన్నాసముద్రం, పెనగలూరు మండలంలో ఎలకచర్ల, కొండూరు, ఓబుల వారిపల్లె మండలంలో వై.కోట, చెన్నరాజుపోడు, ఓబుల వారిపల్లె, గాదెల, మంగంపేటను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో కేంద్ర బలగాలు, షాడో పార్టీల నిఘా ఉంటుందని అధికారులు అంటున్నారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

సంబేపల్లె, మే 10: ఎన్నికల నిర్వహణలో పంచాయతీ సెక్రటరీలు అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీవో నిర్మలాదేవి తెలియజేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలను ఎప్పటికప్పుడు చేరవేయాలని తెలియజేశారు. ఓటర్లు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి వసతులను పరిశీలించాల్సిన బాధ్యత ఉందన్నారు. భోజనాలు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవీంద్ర, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో మండల పూజలు

గాలివీడు, మే 10: మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మండల పూజలు నిర్వహించారు. మార్చి 19, 20వ తేదీల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట అనంతరం 48 రోజుల పాటు భక్తిశ్రద్ధల మధ్య భజన బృందాలతో ఆ స్వామి వారిని ఆరాధించిన పిదప మే 10 శుక్రవారం మండల పూజలు, మూలవిరాట్‌ల కు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం గణపతిపూజ, వాస్తుపూజ, విశేష హోమాలు చేశారు. ఆలయ అర్చకుడు ఆనందాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాదాపు 300 మంది భక్తులకు దాత చీకటి రమేశ్‌బాబు సౌజన్యంతో అన్నప్రసాదాలను అందజేశారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాజంపేట టౌన్, మే 10 : ఐటీఐలో ప్రవేశానికి ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ అన్నమయ్య జిల్లాలోని మూడు ప్రభుత్వ, 12 ప్రైవేటు ఐటీఐలలో 1456 సీట్లు ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు కూడా అప్పటికప్పుడే వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు వారివారి దగ్గరున్న ఐటీఐలలో దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్లను అక్కడే వెరిఫికేషన్ చేసుకొని తదుపరి జరిగే కౌన్సిలింగ్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలియజేశారు.

ఘనంగా బసవ జయంతి

రాయచోటిటౌన్, మే 10: బసవ జయంతి సందర్భంగా పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం బసవేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్‌పర్సన్ పోలంరెడ్డి విజయమ్మ, దేవదాయశాఖ జిల్లా అధికారి విశ్వనాథ్, ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య, కృష్ణయ్యస్వామి బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



బసవేశ్వరుడికి పూజలు చేస్తున్న అర్చకుడు

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఒంటిమిట్ట, మే10 : మండలంలోని ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఎస్పీ రమాకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ముగ్గురికి మించి గుంపుగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వారికి ఓటు వేసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ పురుషోత్తంరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ రమాకాంత్

కల్వర్టు విరిగి రాకపోకలకు ఇబ్బంది

నందలూరు, మే10 : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ గొల్లపల్లె రోడ్డులో పంట కాలువ కల్వర్టుపై సిమెంటు లోడుతో వెళుతున్న లారీ కూరుకుపోయింది. కల్వర్టు బలహీనంగా ఉండడమే కారణమని స్థానికులు అంటున్నారు. దానిని తొలగించకపోవడంతో శుక్రవారం గొల్లపల్లె గ్రామానికి వెళ్లే ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.



కల్వర్టుపై కూరుకుపోయిన లారీ


రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యంకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు


సుగవాసి బాలసుబ్రమణ్యంను ఘనంగా సత్కరిస్తున్న అభిమానులు


సుండుపల్లె మండలం రాయవరంలో ప్రచారం చేస్తున్న ప్రసాద్‌బాబు, విజయశేఖర్‌రెడ్డి

వడివడిగా.. విజయం వైపుగా...

- దూసుకుపోతున్న సుగవాసి బాలసుబ్రమణ్యం
- ముగింపు దశకు ప్రచారం

రాజంపేట, మే 10: రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయం దిశగా పరుగులు తీస్తున్నారు. పోలింగుకు ఒక్క రోజే సమయం ఉండటంతో ప్రచారం పూర్తి చేసి, పోల్ నిర్వహణపై దృష్టి సారించారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గంలోని మందరం రాచపల్లెలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నేతలు, జనసేన పార్టీ, బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మూడు పార్టీల నేతలందరూ కలిసి ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఎన్నికల రోజున తీసుకోవాల్సిన అంశాలు, ప్రత్యర్థి పార్టీ ఎత్తుగడలను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. ఎన్‌డీఏ కూటమి నేతలంతా ఎన్నికల శంఖారావాన్ని పూర్తిస్తూ 13వ తేదీ జరిగే ఎన్నికలకు సమాయత్తమయ్యారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుగవాసి బాలసుబ్రమణ్యంతో పాటు ఆయన సోదరుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, యువనేత సుగవాసి ప్రసాద్‌బాబు, బాలసుబ్రమణ్యం బావమరిది మన్నూరు సునీల్, బాలసుబ్రమణ్యం సోదరుడు జానకిరామ్, శ్రీనివాసులు తదితరులు ఆరు మండలాల్లో పెద్దఎత్తున ప్రచారాలు పూర్తి చేశారు. వీరికి జనాలు మంగళ హారతులు పడుతూ పెద్దఎత్తున డప్పులు మోగిస్తూ గజమాలలు వేస్తూ తిలకం దిద్దుతూ స్వాగతం పలికారు. సుగవాసి బాలసుబ్రమణ్యంకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్వచ్ఛందంగా ప్రజలు ప్రచారాలకు రావడంతో టీడీపీ విజయం నల్లేరుపై నడేకనుకుంటున్నారు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా సుగవాసి బాలసుబ్రమణ్యం నిర్వహించిన ప్రచారాలను మెచ్చుకుంటున్నారు. వైసీపీ పార్టీ హంగు ఆర్భాటాలకు, ఓటర్లను ఆకర్షించడానికి పెద్ద ఎత్తున నగదు తాయిలాలు ఇవ్వడం, వారు అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసాలను చూసి ప్రజలు ఆ పార్టీకి దూరమయ్యారు. ఈ సమయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం నిర్వహించిన ప్రజలకు మంచి స్పందన లభించింది.

దీనికి తోడు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరొందిన కిరణ్‌కుమార్‌రెడ్డి పోటీ చేయడం కూడా కూటమి అభ్యర్థుల విజయానికి బాగా తోడ్పడే అంశం.. ఇంకో ప్రధాన అంశం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల సభకు రావడం, ఈ సభలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని, అన్నమయ్య ప్రాజెక్టును పునరుద్ధరిస్తామని, మెడికల్ కళాశాలను తెస్తామని చెప్పడంతో బాలసుబ్రమణ్యం విజయానికి పెద్ద ఊరటనిచ్చినట్లైంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం సభ పేరిట పెద్దఎత్తున యువకులను క్రోడీకరించి వారికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, మూడు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పడంతో పాటు టీడీపీలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించడంతో యువకులు కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడానికి సిద్ధమయ్యారు. ఇలా ప్రతి అంశం సుగవాసి బాలసుబ్రమణ్యంకు కలసివస్తోంది. రాజంపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పెద్దఎత్తున ప్రచారాలు నిర్వహించారు.


రాజంపేటలో బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

రాజంపేట పట్టణంలో మాజీ మంత్రి సి.రామచంద్రయ్య తనయుడు విష్ణుస్వరూప్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మన్నూరులో హుమయూన్, ప్రముఖ న్యాయవాది సింగంశెట్టి కృష్ణకుమార్, మన్నూరు నాయకులు బండారు పెద్దసుబ్బరాయుడు, బండారు సాయిలు పెద్దఎత్తున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాణసంచా పేలుస్తూ సుగవాసి బాలసుబ్రమణ్యం తరఫున ప్రచారం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మైనారిటీ నాయకులు గుల్జార్‌బాషా ఆధ్వర్యంలో బాలసుబ్రమణ్యంకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. రాజంపేట చుట్టుపక్కల గ్రామాల్లో బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ఆయన బావమరిది మన్నూరు సునీల్, టీడీపీ యువనేత పిడికిటి సంతోష్‌కుమార్ రాజంపేట పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుడు టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నూరు సుధాకర్, సీనియర్ బీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటసుబ్బయ్య, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, మల్లెల శ్రీవాణి, సంజీవరావు తదితరులు ముమ్మర ప్రచారం చేశారు. ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ నవీన్, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు డీఆర్ఎల్ మణి, రాజంపేట మండల టీడీపీ నాయకుడు వెంకటయ్యనాయుడు తదితరులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. రాజంపేట రూరల్ ప్రాంతాల్లో మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, వెంకటేశ్వర్లనాయుడు, బాపనయ్యనాయుడు తదితరులు పెద్దఎత్తున ప్రచారాలు నిర్వహించారు.

సుండుపల్లె: కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మడితాడు, బెస్తపల్లి గ్రామ పంచాయతీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులతో మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యంలను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయవరం సర్పంచ్ షరీఫ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ముంగిరి రమణ, టీడీపీ నాయకులు యూనియన్ బాషా, రఫీక్, జొన్నల అరుణ్‌కుమార్, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాయవరం కస్పాలో...

అరాచక పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయశేఖర్‌రెడ్డిలు తెలిపారు. మండలంలోని రాయవరం కస్పాలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం, బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంస పాలనకు చరమగీతం పాడాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సుగవాసి బాలసుబ్రమణ్యంకు మద్దతుగా యర్రపురెడ్డి శివరామిరెడ్డి, శరత్‌గిరిరెడ్డిలు మండల వ్యాప్తంగా పల్లె, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు భగవాన్ సహాయరెడ్డి, రఫీక్, యూనియన్‌బాషా, పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

వీరబల్లి: సైకిల్ గుర్తుపై ఓటు వేసినా కుమారుడు ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను గెలిపించాలని పార్లమెంట్ మాజీ సభ్యుడు సుగవాసి పాలకొండ్రాయుడు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం గడికోట, తాటిగుంటపల్లి పంచాయతీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. గతంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా గెలిపించి నన్ను ఆదరించినట్లుగా, ఇప్పుడు నా కుమారుడు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, మండల నాయకులు తాటిగుట్ల సురేంద్రరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, వై.సురేంద్రారెడ్డి, వై.శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌రాజు, ఆంజనేయులు, చలపతి, ఎంఆర్‌పీఎస్ నేత రామాంజనేయులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దవటం: మండలంలోని ఆకులవారిపల్లె హరిజనవాడ, మల్లెంవారిపల్లె గ్రామాలలో జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులు అతికారి కృష్ణ అధ్యక్షతన తెలుగు యువత అధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే ఎన్నికల్లో సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సైకిల్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రామచంద్రయ్య కుమారుడు విష్ణుస్వరూప్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, శ్రీనివాస్, విద్యాసంస్థల అధినేత శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: మండలంలోని చిన్నకొత్తపల్లె గ్రామంలో టీడీపీ మండల ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు, జిల్లా టీడీపీ నాయకులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టా నారాయణ, కట్టా సుబ్బరాయుడు, బొబ్బిలి రాయుడు, వెంకటనరసయ్య, చింతగింజల సుబ్రమణ్యం, అడ్వకేటు రాందాసు, కరెంటు రమణ, గజ్జల నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నందలూరు: టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుకు, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చింతలకుంట, ఎర్రచెరువుపల్లి, ఈడిగపల్లెల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు యల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ గంగమిట్ట, నారాయణరాజుపేటల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై, టీడీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ డమ్మీ ఈవీఎంలు చూపిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సమ్మెట ఉమామహేష్, తోట శివశంకర్, రాచయ్య, తోట సుబ్రమణ్యం, వేణు, వెంకటేష్, సోమశేఖర్, ప్యారులాల్, శ్రీను, శివ, ప్రశాంత్, అరుణ్, రాజు, సునీల్, నాగభూషణం, మణి, సుబ్బరాయుడు, వెంకటేష్, చిన్న, సుబ్బు, సుబ్బరాయుడు, రమణ, అరుణ్, మణికంఠ, వెంకటేష్, రామకృష్ణ, సుబ్రమణ్యం, నాగభూషణం, తిరుపాల్ పాల్గొన్నారు.


బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న అతికారి కృష్ణ


రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మహిళానేతలు


సిద్దవటంలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్య


రాజంపేటలో జరిగిన ఆత్మీయ సభకు హాజరైన మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని స్వాగతిస్తున్న టీడీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, శరత్‌కుమార్‌రాజు తదితరులు

కరెంట్ షాక్‌తో రెండు పశువులు మృతి


కరెంట్ షాక్‌తో చనిపోయిన పశువులు

కాశినాయన, మే 10: వడ్డమాను గ్రామంలో గురువారం వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ తీగలు తగిలి కావూరి గురయ్య అనే రైతుకు చెందిన రెండు పశువులు మృతి చెందినట్లు పశువైద్యాధికారి డాక్టర్ రామారావు తెలిపారు. గ్రామస్తులు, బాధితుల వివరాల మేరకు.. నాలుగు రోజుల క్రితం వీచిన గాలి వానకు గ్రామ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కిందపడింది. మేతకు పోయిన పశువులు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాయి. దాదాపు రూ.1.50 లక్షల విలువైన పశువులు చనిపోయా యని బాధిత రైతు వాపోయాడు. 4 రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ పడిపోతే విషయం తెలిసి కూడా కరెంట్ సరఫరాను నిలుపుదల చేయకపోవడం దారుణమని, సిబ్బంది నిర్లక్ష్యంతోనే పశువులు చనిపోయాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తపల్లెలో ఘర్షణ

- ఇరువర్గాలపై కేసు నమోదు


వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారంటూ మీడియా ఎదుట వాపోతున్న టీడీపీ నాయకురాలు నసీబ్‌జాన్

రాయచోటి టౌన్, మే 10: మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో శుక్రవారం టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. పోలీసుల కథనం మేరకు... స్థానిక పారువేట మండపం వీధిలో వైసీపీ మున్సిపల్ ఛైర్మన్‌తో పాటు మరికొంత మంది ప్రచారం చేస్తుండగా టీడీపీ నాయకురాలు నసీబ్ జాన్ అడ్డుకోవడంతో ఇరు పార్టీల కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు టీడీపీ నాయకురాలు నసీబ్‌జాన్‌తో పాటు మరో నలుగురిపై, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఫయాజ్‌బాషాతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా, నసీబ్‌జాన్ ఇంటిపై వైసీపీ నేతలు దాడి చేసి, ఆమెతో పాటు ఆమె కూతుళ్లు, అల్లుళ్లను చితక బాధినట్లు బాధితులు ఆరోపించారు. వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, త్వరలోనే వారికి గుణపాఠం చెబుతామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా అన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులు రెన్యువల్స్ చేసుకోవాలి

- డీఎంహెచ్‌ఓ నాగరాజు

పులివెందుల రూరల్, మే 10: ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా రెన్యువల్స్ చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.నాగరాజు సూచించారు. శుక్రవారం పట్టణంలోని పలు ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ బాలాంజనేయులుతో కలిసి డీఎంహెచ్‌ఓ పలు ఆసుపత్రులను తనిఖీ చేశారు. ప్రతి ప్రైవేటు ఆసుపత్రులు ఏపీఎంసీ యాక్టు ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. అప్పుడప్పుడు మాక్ డ్రిల్ చేయాలని కోరారు. ఆసుపత్రులలో జరిగిన డెలివరీలు, జననాలు, ఓపీ సర్వీసులు పరిశీలించారు. సీ సెక్షన్ డెలివరీస్ ఎక్కువ జరగకుండా చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో పొందుపరచి మున్సిపాలిటీలో రిపోర్టులు సమర్పించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలోని యర్రగుడిపల్లెలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఖాజామొయినుద్దీన్, భాకరాపురం యూపీహెచ్‌సీ డాక్టర్ శాంతికుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, ఏపీఎంఓ వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ నాగరాజు

బొమ్మేపల్లెలో గాలివాన బీభత్సం

- గాలికి పైకి లేచిన ఇంటి పైకప్పు రేకులు

జమ్మలమడుగు, మే 10: కళ్లముందే ఇంటి పైకప్పు గాలికి లేచిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి ప్రజలు భయాందోళనకు గురయ్యాయి. అందులో భాగంగా గురువారం రాత్రి జమ్మలమడుగు గ్రామీణ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గాలితో కూడిన వర్షం కురిసింది. ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. మండలంలోని పూర్వపు బొమ్మేపల్లె గ్రామంలో రాత్రి కురిసిన గాలీవానకు ఓ ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. గునకనపల్లె లక్ష్మీదేవి రేకుల ఇళ్లు పైకప్పు గాలికి కళ్లెదురుగానే లేచిపోయి పడింది. ఇంట్లో వస్తువులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. గ్రామంలో కరెంటు తీగలు తెగిపోయి అంధకారంగా మారింది. అలాగే ఒంటిమిద్దె తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ ఘటనలో బాధితురాలు లక్ష్మీదేవి తనకు దాదాపు రూ.2 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగిందని వాపోయింది.


గాలికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పు


బాధిత మహిళ



నిరుపేదల ఇళ్లను నేల మట్టం చేసిన దృశ్యం (ఫైల్‌ఫొటో)

విధ్వంసం వైసీపీ నైజం

'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా' నానుడిలా వైసీపీ నేతల తీరు సాగుతోంది. సాధారణంగా ఏదైనా కొత్త ప్రభుత్వం ఏర్పడితే ఒక మంచిపని చేసి పాలనను ప్రారంభిస్తుంటారు. అయితే జగన్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటవుతూనే మొదటి పనిగా అమరావతిలోని ప్రజావేదిక భవనాన్ని కూల్చివేసి పాలన ప్రారంభించారు. ఆయన ప్రభుత్వంలో ఎన్నికైన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే, జగన్‌కు వీరవిధేయుడు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరులో విధ్వంస కాండను మొదలెట్టారు. కూరగాయల మార్కెట్‌పై హైకోర్టులో స్టే వున్నా దౌర్జన్యంగా కూల్చివేయడం మొదటిది. కోర్టులు అన్నా లెక్కలేకుండా కోర్టు స్టే ఉన్నా మార్కెట్‌ను కూల్చిన ఘనుడని ఆరోపిస్తున్నారు. 'ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్‌ను కూల్చితే మొదటగా నా గుండెలమీద తొక్కుకుని వెళ్లాలని' ప్రతిపక్ష ఎమ్మెల్యేగా వ్యాపారులకు హామీ ఇచ్చిన ఆయన ఎమ్మెల్యే కాగానే మార్కెట్‌లో పచ్చిసరుకున్నా వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేసి ఖాళీచేయించారు. వ్యాపారుల సామాన్లు కూడా తీసుకునేందుకు సమయం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా బయటికి గెంటారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ రాధను ముందు పెట్టి ఈ విధ్వంస రచన నడిపించారు. అంతేకాదు విద్యార్థులు చదువుకునేందుకు విదేశీ మహిళ (లండన్‌వాసి) అనిబీసెంట్ నిర్మించిన అనిబీసెంట్ మున్సిపల్ హైస్కూల్‌ను మార్కెట్‌కు ధారాదత్తం చేయడం వెనుక ఆదాయం పొందడమనే కుట్ర దాగిఉందని పలు ఆరోపణలున్నాయి. అనిబీసెంటు హైస్కూల్ గ్రౌండ్‌లో 2 ఎకరాలు క్రీడా మైదానం ధ్వంసం చేసి తాత్కాలిక కూరగాయల మార్కెట్‌ను నిర్మించారు. ఇందులో వ్యాపారుల నుంచి రెండు కోట్ల వరకు డబ్బు వసూలు చేసి, మున్సిపాలిటీనే నిర్మించినట్లు బిల్లులు చేసుకున్నారని బలమైన ఆరోపణలున్నాయి. పేదల కోసం టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను, వాజ్‌పేయ్‌నగర్‌లో నిరుపేదల ఇళ్లు సైతం నేలమట్టం చేశారు. ఇరిగేషన్ లష్కర్ క్వార్టర్స్ కూల్చివేయడం, దళితుల మరుగుదొడ్లు ధ్వంసం చేసి తన వీరవిధేయతను చాటుకున్నారు రాచమల్లు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రాష్ట్రంలో కక్ష పూరిత పాలన సాగించారు. ఈ విషయం సాక్షాత్తు రాచమల్లు అనుచరుడే వెల్లడించిన వీడియో వైరల్ అవుతోంది. ఇదీ ఎమ్మెల్యే రాచమల్లు నైజం, తీరు. వివరాల్లోకెళితే... - ప్రొద్దుటూరు -

స్టే వున్నా దౌర్జన్యంగా మార్కెట్ కూల్చివేత ● వాజ్‌పేయ్‌నగర్‌లో నిరుపేదల ఇళ్లు నేలమట్టం ● రోడ్డువిస్తరణ పేరిట జెండా చెట్టు కూల్చివేత
ఇరిగేషన్ లష్కర్ క్వార్టర్స్ కూల్చివేత ● దళితుల మరుగుదొడ్లు ధ్వంసం ● టిడ్కో ఇళ్లు నేలమట్టం
ఇదీ ప్రొద్దుటూరులో రాచమల్లు విధ్వంస కాండ

టిడ్కో ఇండ్లు నేలమట్టం



టీడీపీ ప్రభుత్వంలో పట్టణంలోని ఆర్‌టీఓ కార్యాలయం వద్ద 72 ఎకరాల విలువైన స్థలాల్లో నిర్మించిన టిడ్కో ఇండ్లు సెంటు స్థలాల్లో నిర్మించారు. అవి మా ఇంట్లో మరుగుదొడ్లంత లేవని, ఎలా వుంటారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రశ్నించారు. వాటికి డబ్బు కట్టవద్దని ఇంటింటికీ తిరిగి టిడ్కో ఇళ్లకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే రెండు సెంట్లలో ఉచితంగా ఇల్లు నిర్మించి ఒకచేత్తోపట్టా మరోచేత్తే తాళం ఇస్తామన్నారు. అలా ఇవ్వకుంటే 2024 ఎన్నికలకు ఈ ముఖంతో ఓట్లడగను రానన్నారు. కానీ జగనన్న కాలనీలపేర ఊరికి దూరంగా ఆవాసానికి పనిరాని భూముల్లో సెంటు స్థలంలో లబ్ధిదారులే నిర్మించుకోవాలని చెప్పి ప్రభు త్వం చేతులెత్తేసింది. రెండు సెంట్ల హామీ ఉచితంగా ఇంటి నిర్మాణం అని చెప్పి రాచమల్లు మోసం చేశారు. విలువైన టిడ్కో ఇండ్లను కూడా దక్కకుండా చేశాడు. ఆ స్థలాలను అనుడాకు అప్పగించి దాదాపు 43 ఎకరాలను జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ కింద డబ్బులున్న వారికి ప్రభు త్వం సెంటు రూ.5 లక్షల వంతున పేదలకు చెందిన టిడ్కో స్థలాలను విక్రయించి ఖజానాలో రూ215 కోట్లు జమచేసుకున్నారు. విలువైన స్థలాల్లోపేదలు వుండకూడదనే రాచమల్లు కుట్రను పసిగట్టిన టిడ్కో లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహంతో వున్నారు.

రోడ్డువిస్తరణ పేరిట జెండా చెట్టు కూల్చివేత



గవిని సర్కిల్ నుంచి వాసవీ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టారు. ఇందులో జెండాచెట్టు అడ్డంగా వుందని ముస్లింల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా జెండా చెట్టును కూల్చారు. దీంతో స్వపక్షంలో విపక్షం తయారై వైసీపీలోని వైస్ చైర్మన్ ఖాజా సహా కౌన్సిలర్లు మహ్మద్‌గౌస్ ఇర్ఫాన్ గౌస్ తదితరులు ఆందోళన చేపట్టారు. వీరిని అరెస్టు చేసి వన్‌టౌన్‌కు తరలిస్తే అక్కడ కూడా బైఠాయించి రాచమల్లు దౌర్జన్య కాండపై స్వపక్షీయులే ధ్వజమెత్తారు. దీంతో రాచమల్లు నుంచి ముస్లిం కౌన్సిలర్లు దూరమయ్యారు.

వాజ్‌పేయ్‌నగర్‌లో పేదల ఇళ్లు నేలమట్టం

టూటౌన్ బైపాస్ రోడ్డు మీద వున్న వాజ్‌పేయ్ నగర్ పేదలు పట్టా భూముల్లో మడూరు కాల్వ వెంట గుడిసెలు ఇండ్లు నిర్మించుకుని 30 ఏళ్లుగా నివాసముంటున్నారు. ఈ స్థలాల యజమానులు చాలా ఏళ్లగా పట్టించుకోక పోవడం, నేడు ఆ స్థలాలకు ధరలు రావడంతో వారు హైకోర్టుకు వెళ్లి ఇండ్లు ఖాళీ చేయించడానికి ఆర్డర్ తెచ్చుకున్నారు. అయితే పేదలకు న్యాయం జరగకుండా అక్కడి నుంచి ఖాళీ చేయరని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. వాళ్లకు జగనన్న కాలనీలో ప్రభుత్వం స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించాకే వాజ్‌పేయ్‌నగర్ నుంచి ఖాళీ చేస్తారని హామీ ఇచ్చారు. లేదంటే భూ యజమానుల నుంచి నష్టపరిహారం ఇప్పిస్తానని, ఇవ్వకుంటే నేనే ఇచ్చి మీకు ఇళ్లు కట్టిస్తానన్నాడు. కానీ పట్టా భూముల యజమానుల నుంచి కోట్లరూపాయల ముడుపులు ముట్టాక వాజ్‌పేయ్‌నగర్ వాసుల ఓట్లు నాకు వెంట్రుకతో సమానమని వారినే బెదిరించారు. దీంతో వందలాది మంది పోలీసులు రెవెన్యూ సిబ్బంది నిర్ధాక్షిణ్యంగా గుడిసెలు కూల్చి పేదలను కట్టుబట్టలతో రోడ్డపాలు చేశారు. ఈ ఆరోపణలన్నీ వాజ్‌పేయ్ నగర్‌లో గుడిసెల కూల్చివేత సందర్భంగా పేద మహిళలు రాచమల్లుకు శాపనార్థాలు పెట్టి అతని మోసకారి తనాన్ని మీడియా ఎదుటే బహిర్గతం చేశారు. ఊరంతా దోచాడు ఇప్పుడు పేదల స్థలాలు కావాలా అంటూ దుమ్మెత్తి పోశారు.



వాజ్‌పేయ్ నగర్‌లో నిరుపేదల గూళ్లు కూల్చుతున్న దృశ్యం (ఫైల్‌ఫొటో)

దళితుల సామూహిక మరుగుదొడ్లు కూల్చివేత



మరుగుదొడ్ల కూల్చివేతపై కమిషనర్ రాధను చుట్టుముట్టిన దళితులు (ఫైల్ ఫొటో)

మున్సిపాలిటీ పరిధి 6 వవార్డు డ్రైవరుకొట్టాల, ఎర్రన్నకొట్టాల దళితుల కోసం మున్సిపాలిటీ నిర్మించిన సాముహిక మరుగు దొడ్లను కూల్చివేశారు. స్థానికులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కమిషనర్ రాధను ముందు పెట్టి కథ నడిపారు. దీనికి ఆ స్థలం ప్రైవేటు వ్యక్తుల దని వారు కోర్టుకు వెళ్లి మరుగుదొడ్లు ఖాళీ చేయించాలని ఉత్తర్వులు తెచ్చుకున్నారని కమిషనర్ రాధ తెలిపారు. గతంలో మున్సిపల్ అధికారులు సర్వే చేయకుండా కట్టారని తప్పు పట్టారు. దీంతో దళితులు ఆగ్రహించి ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి బైఠాయించారు. ఎమ్మెల్యే రాచమల్లు తనకు ఈ విషయం తెలియదని అయినా కమిషనర్ చేసింది తప్పుకాదని వాదించారు. ఈ సంఘటనను 6వవార్డు వైసీపీ మాజీ కౌన్సిలర్ యామిని సీఎం జగన్ భార్య భారతి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పైనుంచి అక్షింతలు పడడంతో తిరిగి అక్కడే దళితులకు సామూహిక మరుగుదొడ్లు రాచమల్లు దగ్గర వుండి కట్టించారు.

ఇరిగేషన్ లష్కర్ క్వార్టర్స్ కూల్చివేత



మైదుకూరు హైవేపై వున్న ఇరిగేషన్ లష్కర్‌క్వార్టర్స్‌ను కూల్చిన దృశ్యం (ఫైల్‌ఫొటో)

మైదుకూరు రోడ్డులో హైవే పక్కన వున్న ఇరిగేన్ శాఖకు చెందిన లష్కర్ క్వార్టర్స్‌ను రాత్రికి రాత్రి కూల్చి తమ వెంచర్‌లో కలుపుకోవడానికి ఎమ్మెల్యే రాచమల్లు అన్న కిరణ్‌రెడ్డి యత్నించారు. ఇది ఇరిగేషన్ అధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే వారు కేసు నమోదు చేయించారు. పోలీసులు కేవలం ఎక్స్‌కవేటర్ డ్రైవరుపై కేసు పెట్టి చేతులు దులిపేసుకున్నారు. దీనిపై రాచమల్లు వివరణ ఇస్తూ అక్కడ రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే వాటిని కూల్చామే తప్ప ఆస్థలం కబ్జాచేయడానికి కాదని వివరించాడు. కబ్జా కథ బయట పడకుండా ఆసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకని పోలీసుల పాత్ర తానే చేసినట్లు కొత్త కథను అల్లి ప్రజలను నమ్మించాలని చూశారు.

దూసుకుపోతున్న సైకిల్ | ఊగిసలాటలో ఫ్యాను

● కమలాపురంలో ఎమ్మెల్యే రవిరెడ్డిపై సొంత కేడరులో తీవ్ర వ్యతిరేకత
నవరత్నాలు తప్ప అభివృద్ధి శూన్యం ● భూకబ్జాలు, మట్టిమాఫియా దందా

(కడప - ఆంధ్రజ్యోతి): సీఎం జగన్ మేనమామ పి.రవీంద్రనాధరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కమలాపురంలో ఈ సారి సైకిలు జోరు కనిపిస్తోంది. గత రెండు ఎన్నికల్లో కమలాపురం జనం ఫ్యాను గుర్తుకే పట్టం కట్టి గిరగిరా తిప్పారు. ఈ సారి అప్పట్లో తిప్పిన చేతులే రివర్స్ కావడంతో ఫ్యాను వెనక్కి తిరుగుతోందని రాజకీయ పరిశీలకులు వివరిస్తున్నారు. కమలాపురంలో వరుసగా ఏ ఎమ్మెల్యే కూడా హ్యాట్రిక్ సాధించలేదు. ఇప్పుడు హ్యాట్రిక్ కోసం ఎమ్మెల్యే రవిరెడ్డి బరిలో దిగుతుండగా తొలిసారి యువకుడు పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి పోటీ చేస్తున్నారు.

పాలన కబ్జాలమయం

నియోజకవర్గంలోని పెండ్లిమర్రి, వీఎన్‌పల్లెల్లో, కొందరు కమలాపురం వైసీపీ నేతలకు నేరుగా వైఎస్ కుటుంబానికి సంబంధాలున్నాయి. దీంతో 2014 ఎన్నికల్లో రవీంద్రనాధరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. అయితే అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం ఉండేది. ప్రభుత్వం లేని కారణంగా ఎమ్మెల్యే ఏం చేయలేకపోయారని ఆ పార్టీ నేతలు కార్యకర్తలు కూడా సరే అనుకున్నారు. అయితే 2019లో వైసీపీ అధికారం చేపట్టి జగన్ సీఎం అయ్యారు. పులివెందుల తరువాత కమలాపురమే అభివృద్ధి ఉంటుందంటూ చెప్పుకొచ్చారు. అయితే అదంతా రివర్స్ అయింది. భూకబ్జాలు, మట్టి, ఇసుక దందాలకు పరిమితమైంది. జగన్ చిన్నాన్న దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డికి ఆర్టీసీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. నియోజకవర్గమంతా రవీంద్రనాధరెడ్డి, మల్లికార్జునరెడ్డిదే రాజ్యమైంది. సీకేదిన్నె, పెండ్లిమర్రి, వీఎన్‌పల్లె, కమలాపురం వల్లూరు ఎక్కడ పడితే అక్కడ భూ ఆక్రమణలు జరిగాయి. భూములు కోసమే అధికారంలోకి వచ్చిందనే విమర్శ పార్టీకేడరులో ఉంది. మరో పక్క మల్లికార్జునరెడ్డి, ఆయన సోదరుడు వీరారెడ్డి ఇసుకను గుప్పిట్లో పెట్టుకుని లూటీ చేశారనే ఆరోపణలున్నాయి. కొప్పర్తి పారిశ్రామికవాడ, పెద్దపెద్ద కాంట్రాక్టు పనులన్నీ ఎమ్మెల్యే చేస్తారని చెబుతారు.

టీడీపీలో ఆత్మవిశ్వాసం

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు వెల్లువలా రావడం ఆ పార్టీలో మంచి జోష్ నింపుతోంది. టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి బలమైన నేత. గతంలో దివంగత వీరారెడ్డి, శివారెడ్డి లాగ పుత్తా నరసింహారెడ్డి కూడా బలమైన నేత, మంచి బంధువర్గం ఉంది. పుత్తా నరసింహారెడ్డి ముక్కుసూటిగా వెళతారంటారు. నాలుగుసార్లు పోటీ చేసి ఓడినా ఈ సారి కొడుకు గెలుపు కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. తన బంధువర్గం ఉత్సాహంగా పనిచేస్తున్నారు. దీనికి తోడు తెలంగాణలో బలమైన బీఆర్ఎస్ నేత, చైతన్యరెడ్డి మామ ఇక్కడే మకాం వేసి ఎన్నికల వ్యూహం రచిస్తున్నారు. రవీంద్రనాధరెడ్డి పాలన చూసిన తరువాత ఈ సారి జనం మూడ్ సైకిలుపైకి మళ్లింది. సూపర్‌సిక్స్ పథకాలు జనాల్లో కనెక్ట్ కావడం, వైసీపీ నుంచి భారీగా బలమమైన నేతలు చేరికలు గెలుపునకు ఊపుతెస్తూ జోష్ తెస్తోంది.

కేడరులో తీవ్రవ్యతిరేకత

ఎమ్మెల్యే రవీంద్రనాధరెడ్డిపై కేడరులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయనకు వ్యతిరేకంగా సమావేశాలు కూడా నడిపారు. పార్టీ కోసం సొంత ఆస్తులు అమ్ముకుంటే అధికారంలోకి వచ్చాక మమ్మల్ని వదలేశారనే భావన కేడరులో తలెత్తింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ నుంచి టీడీపీలోకి క్యూకట్టారు. నియోజకవర్గంలో 80 గ్రామ పంచాయతీలకు 60 పంచాయతీల నుంచి వైసీపీ నేతలంతా సైకిలు ఎక్కేశారు. గత ఎన్నికల్లో 28వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పట్లో పెండ్లిమర్రి మండలంలో 7800 పైచిలుకు, వీఎన్‌పల్లె 6900, కమలాపురంలో 6వేలు, చెన్నూరు, వల్లూరులో 4వేల చొప్పున మెజార్టీ వచ్చింది. ఇప్పుడు సీన్ రివర్స్, వైసీపీలో కీలక నేతలంతా టీడీపీలోకి జంప్ అయ్యారు. సొంతపార్టీ నేతల భూములనే అన్యాక్రాంతం చేయడంతో కరుడుగట్టిన వైసీపీ అభిమానులంతా టీడీపీలోకి వలస బాట పట్టారు.

ఎమ్మెల్యే రవిరెడ్డి బలాలు



ఎమ్మెల్యే రవిరెడ్డి బలం సీఎం జగనే. ఆయన ఎప్పుడేకానీ నాకు ఓటు వేయమనడు. జగన్‌కు ఓటు వేయాలంటాడు. పోల్ మేనేజ్‌మెంటులో చాలా దిట్ట. చెస్‌లో బంటును ఎప్పుడు వాడా లి, ఏనుగు ఎప్పుడు వాడాలో, గుర్రం ఎప్పుడు వాడాలో, ఒంటెను ఎప్పుడు ఆడించాలో తెలిసిన వ్యక్తి. చిన్నచిన్న పనులకు కమిషన్లు తీసుకోకుండా పోవడం, ఉద్యోగాలకు డబ్బు ఆశించడు. నవరత్నాలు సంక్షేమ పథకాలు. అసంతృప్తి ఉన్న నేతలతో నేరుగా సీఎంతో ఫోను చేయించే నేర్పరి.

బలహీనతలు

సర్వరాయసాగర్ ద్వారా రైతుల భూముల కన్నా చేపల చెరువుకు నీరు తీసకెళ్లారనే రైతుల్లో ఆగ్రహం. పని అయిన తరువాత కేడరును వదలివేయడం. సీకేదిన్నె జడ్పీటీసీ పనిచేసే సమయంలో జడ్పీఛైర్మన్‌గా ఉండేవారు. అప్పట్లో సీకే దిన్నె నేతలతో బాగా ఉండేవారు. ఇప్పుడు కమలాపురం ఎమ్మెల్యే కావడంతో సీకేదిన్నె, కడప నేతలను వదిలేశారనే ఆరోపణ. విపరీతమైన భూముల పిచ్చి. సొంతంగా కేడరు లేకపోవడం.

టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి బలం



తండ్రి పుత్తానరసింహారెడ్డి వరుసగా నాలుగుసార్లు ఓడిపోవడం జనాల్లో ఈ సారి సానుభూతి. బంధువర్గమంతా కసిగా ఎన్నికల్లో పనిచేస్తున్నారు. బలమైన కేడరు ఎన్నికల రోజున పుత్తా బలంతో వైసీపీ దౌర్జన్యం చేయాలన ఆలోచన రాకపోవడం. సూపర్‌సిక్స్ పథకాలు జనాల్లో బాగా వెళ్లడం, వైసీపీ నుంచి చేరికలు. తెలంగాణ నేత అయిన మామ ప్రత్యేక పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం చేయడం.

సైకిల్ జోరు.. ఫ్యాను బేజారు

● రాజంపేటలో వేగం పుంజుకున్న సైకిల్
● ప్రజావ్యతిరేక అంశాలతో వేగం తగ్గిన ఫ్యాను

రాజంపేట, మే10: రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఆయన సుడిగాలి పర్యటన పూర్తి చేసుకున్నారు. ప్రచారాలు పూర్తి కావడంతో ఇక ఎన్నికల నిర్వహణపై దృష్టిసారించారు. ప్రజా వ్యతిరేక విధానాలతో నియోజకవర్గంలో వైసీపీ ఎదురీదుతోంది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆకేపాటి అమర్‌నాథరెడ్డి పోటీ పడుతున్నారు. అయితే ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి ఈ ఐదేళ్లలో జరిగిన వైసీపీ వైఫల్యాలతో ఎదురీదుతున్నారు. ఆయన ప్రస్తుతం జడ్పీ ఛైర్మన్‌గా ఉంటూ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి మొండిచేయి చూపడంతో అమర్‌నాథ రెడ్డికి సహకరించడం లేదు. దీంతో ఆయన వర్గమంతా టీడీపీ వైపు మొగ్గు చూపుతోంది. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యంకు కొండత బలం చేకూరినట్లైంది. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా అభివృద్ధి అంశంలో ఈ ప్రాంతాన్ని అణగదొక్కిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది. పార్లమెంటరీ నియో జక వర్గ కేంద్రమైన రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని చేయకపోవడంతో నియోజకవర్గంలో వైసీపీకి శాపంలా పరిణమించింది. రాజంపేటను జిల్లా కేంద్రం చేయలేమని ఎన్నికల రోడ్ షోలో జగన్ మోహన్‌రెడ్డి స్పష్టంగా చెప్పేశారు. దీంతో రాజంపేట ప్రజలు వైసీపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇక అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. ఈ విషయంపై సుమారు 25 గ్రామాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వారికి పునరావాస చర్యలు తీసుకోకుండా, రైతులను ఆదుకోకుండా వారికి ఇంటి నిర్మాణాలు పూర్తిచేయకుండా ఉండడంతో ఆ ప్రాంతీయులంతా వైసీపీకి వ్యతిరేకంగా ఉండడంతో అమర్‌నాధరెడ్డికి ఈ అంశం ఎంతో ఇబ్బంది పెట్టేదిగా ఉంది. ఇటు మేడా మల్లికార్జునరెడ్డి పనిచేయక పోవడం, అన్నమయ్య ప్రాజెక్టు ప్రభావం ఎక్కువగా చూపడం, జిల్లా కేంద్రం వ్యవహారంతో ప్రజలు వైసీపీకి దూరంగా ఉండడంతో ఇక్కడ వైసీపీ గడ్డుపరిస్థితులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. అయితే ఓటుకునోటు అంశంలో ఎక్కువ ప్రభావం చూపుతున్నారు. పెద్దఎత్తున నియోజకవర్గ ప్రజలను తమ వైపు తిప్పుకోవడానికి ప్రజల్లో ఉన్న అసంతృప్తిని చల్లార్చడానికి పేద ప్రజలకు డబ్బును పెద్దఎత్తున పంచుతున్నారు. ఎక్కడా తమ అధికార తప్పిదాలు శాపాలుగా మారుతాయన్న భయంతో విచ్చలవిడిగా ప్రజలకు డబ్బు పంపిణీ చేస్తూ వైసీపీ నేతలు ముందుకు సాగుతున్నారు. ఇకపోతే రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఇప్పటికే నియోజక వర్గంలోని ఆరు మండలాలు, రాజంపేట మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆయనకు తోడుగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నిలిచింది. మూడు పార్టీల్లోనూ ప్రధాన నేతలంతా సుగవాసికి మద్దతుగా నిలిచి అన్ని మండలాల్లో, పట్టణాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఎక్కడ చూసినా వీరికి తండోపతండాలుగా వచ్చి మేళతాళాలతో మంగళహారతులు పడుతూ బాలసుబ్ర మణ్యంను స్వాగతించారు. స్వచ్ఛందంగా ప్రజ లు రావడం, ఉత్సాహం గా ప్రచారాల్లో పాల్గొనడం, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి బహిరంగంగా మద్దతు తెల పడంతో సుగవాసి గెలుపు నల్లేరుపై నడకేనని తెలుస్తోంది. ప్రధానంగా టీడీపీకి కలిసి వచ్చే అంశం జిల్లా ప్రకటన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం నెలరోజులుగా ఎక్కడికి వచ్చినా రాజంపేటను మీ మనోభావాలకు అనుగుణంగా జిల్లా కేంద్రం చేసి తీరతానని ప్రకటించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఒప్పించి రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని వారిచేత బహిరంగంగా ప్రకటింపచేసి విజయం సాధించారు. దీంతో సుగవాసి బాలసుబ్రమణ్యంకు ప్రజామద్దతు సంపూర్ణంగా లభించింది. జిల్లా కేంద్రం వ్యవహారంపై ప్రజలు చాలా మనోవేదన చెందుతున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రం చేయని వైసీపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ సమయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం తమ అధినేత చేత జిల్లా కేంద్రం చేస్తామని ఎప్పుడైతే ప్రకటించడంతో రాజంపేట ఓటు బ్యాంకుకు మారడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఈ ప్రాంతంలో అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన సంఘటన రెండు న్నరేళ్లగా ఈ ప్రాంత ప్రజలను ఆగ్రహానికి గురి చేస్తోంది. ఈ అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే పునఃరుద్ధరిస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని పునరావాస చర్యలు తీసుకుంటామని బాలసుబ్రమణ్యం ప్రకటించడంతో కాకుండా తమ అధినేతల చేత ప్రకటింపచేశారు. దానికి తోడుగా రాజంపేటకు గతంలో మంజూరైన మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించడంపై ఆగ్రహంతో ఉన్న ప్రజలకు మెడికల్ కళాశాలను తప్పక ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామని నారా చంద్రబాబు, నారా లోకేష్ చేత ప్రకటింపజేసి విజయం సాధించారు. కావున ఈ అంశాలన్నీ సుగవాసి బాలసుబ్ర మణ్యంకు కలిసివచ్చాయి. అంతకముందుగా ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాదా సీదా ప్రజాజీవనానికి అనువుగా ఉండడం, ఉన్నత విద్యావంతులు కావడం, ఆడిన మాట తప్పకపోవడం, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేయడం రాజంపేట నియోజకవర్గ ప్రజలకు సుగ వాసి బాలసుబ్రమణ్యం అంటే మక్కువ కలిగింది. అటు అధికార పార్టీ అరాచకాలు ఆ పార్టీకి శాపంగా మారితే టీడీపీ విజయానికి కూటమి నేతల కలయిక, బాలసుబ్రమణ్యం వ్యవహార శైలి బాగా కలిసివచ్చే అవకాశముంది. ఇందు ఫలితంగా రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు.



సుగవాసి బాలసుబ్రమణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి



ఆకేపాటి అమర్‌నాధరెడ్డి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం

నిమ్మనపల్లి, మే 10: ట్రాక్టర్ బోల్తా పడి వెంకటముని(45) అనే వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకొంది. ఎస్ఐ లోకేశ్‌రెడ్డి కథనం మేరకు చౌడేపల్లి మండలం పొదలపల్లెకు చెందిన వెంకటముని వాల్మీకిపురం మండలం చింతపర్తిలో ట్రాక్టర్ ద్వారా ఎండు గడ్డి తోలి, చౌడేపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలో అగ్రహారం పంచాయతి చింతపర్తివారి పల్లె వద్ద రాత్రి సమయంలో మలుపు వద్ద ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసలు సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. వెంకటముని ట్రాక్టర్‌ను స్పీడు గా నడపడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. వెంటనే మృతదేహాన్ని మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి పోస్టుమార్టం చేయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

టీడీపీ నాయకుడు హనుమంతరెడ్డిపై రాళ్ల దాడి


రాళ్ల దాడిలో గాయపడ్డ హనుమంతరెడ్డి

రామసముద్రం, మే 10: రామసముద్రం మండలం అరికెల పంచాయతీ దాసిరెడ్డిపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నాయ కుడు హనుమంతరెడ్డిపై గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఎన్నికల ప్రచారం ముగిం చు కుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా దుండగులు హనుమంతరెడ్డి ప్రయా ణిస్తున్న వాహనంపై మూకుమ్మడిగా రాళ్లు విసిరినట్లు బాధితుడు తెలిపారు. హనుమంతరెడ్డి తలకు బలమైన గాయం కాగా స్థానికులు అతనిని పుంగ నూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇది వైసీపీ నాయ కుల పనేనని ఎదురుగా రాలేక దొంగచాటున దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు విద్యాసాగర్, బొమ్మన చెరువు శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, అల్తాఫ్, చిన్నాస్వామి, స్థానికం రాజేష్ ఆస్పత్రికి వెళ్లి హనుమంతురెడ్డిని పరామ ర్శించారు. ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హనుమంతురెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

మదనపల్లెలో ఇరువర్గాల దాడి

మదనపల్లె అర్బన్, మే 10: స్థానిక పట్టణంలోని నక్కలదిన్నె తాండాలో ఓట్ల డబ్బుల విషయమై ఇరువర్గాలు దాడికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల మేరకు శుక్రవారం స్థానిక నక్కలదిన్నెకు చెందిన గిరిధర్‌నాయక్, జయనాయక్, మునస్వామినాయక్, హరినాయక్‌లకు ఈశ్వర్‌నాయక్, అమరేంద్రనాయక్, వినోద్ నాయక్‌ల మధ్య ఓట్ల కోసం ఇచ్చిన డబ్బుల విషయంగా గొడవ చోటు చేసుకుంది. తమ ఓట్లుకు సంబంధించిన డబ్బులు అందడంలేదని 25వ వార్డులోని ఓట్లు వేరే పోలింగ్ బూత్‌లకు ఎలా మారతాయని ప్రశ్నించారు. దీనికి కౌన్సిలరే బాధ్యత తీసుకుని డబ్బులు ఇప్పించే ఏర్పాటు చేయాలని వారు కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్‌ను నిలదీశారు. ఇందుకు కౌన్సిలర్ సమాధానం ఇస్తూ వార్డులో కొన్ని ఓట్లు వేరేవేరే పోలింగ్ సెంటర్‌కు మారాయని అక్కడకు వెళ్లి విచారించమని చెబుతుండగా మాట మాట పెరిగి ఇరువర్గాలు పరస్పరం ఘర్షణ పడ్డారు. ఈఘర్షణలో కర్రలతో, రాళ్లతో మూకుమ్మడిగా దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ వల్లీబసు కేసునమోదు చేయను న్నట్లు పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

బి.కొత్తకోట, మే10: బి.కొత్తకోట పట్టణంలో ఓ వివాహిత అదృశ్యం అయినట్లు సీఐ సుర్యనారాయణ తెలిపారు. పట్టణంలోని తేరువీధికి చెందిన రాజశేఖర్ భార్య చిన్నదేవి(20) శుక్రవారం ఉదయం నుంచి అదృశ్యం అయినట్లు ఆమె భర్త ఫిర్యాదు చేశాడన్నారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి


మదనపల్లెలో పీవో, ఓపీవోలకు సూచనలిస్తున్న ఆర్‌వో హరిప్రసాద్


గుర్రంకొండ మర్రిపాడు పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న అధికారులు

మదనపల్లె టౌన్, మే 10: ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీలో ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక జడ్పీహైస్కూల్లో ఎన్నికల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. ఆర్‌వో మాట్లాడుతూ ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌తో పాటు ఇతర సామగ్రి చెక్‌లిస్టు తీసుకుని ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులు సరిచూసుకోవాలన్నారు. ఏదైనా ఈవీఎంలు పనిచేయకపోతే వాటి స్థానంలో వేరే ఈవీఎంలు తీసుకోవాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించి రూట్ బస్సుల్లోనే పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని వారిని సెక్టోరియల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే సోమవారం సాయంత్రం పోలింగ్ పూర్తి అయ్యాక, ఈవీఎంలు సీలు వేసి, పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని జాగ్రత్తగా తీసుకొచ్చి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అప్పజెప్పాలన్నారు. ఈ ప్రక్రియలో ఏదేని సమస్య వచ్చినా వెంటనే సెక్టోరియల్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు బాధ్యులవుతారని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్‌వో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు

గుర్రంకొండ, మే 10:గుర్రంకొండ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేయించారు. మండలంలో 43 పోలింగ్ కేంద్రాలుండగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్ క్యామ్‌లను రెండు రోజులుగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులు వెబ్ క్యామ్‌ల ఏర్పాటును పర్యవేక్షించి పనులను పూర్తి చేయిస్తున్నారు. మండలంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చేస్తామని ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. అలాగే శనివారం సాయంత్రం 5 గంటల తరువాత ఏ రాజకీయ పార్టీ ప్రచారాలను కొనసాగించరాదన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కలకడ, మే 10:మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతులను కల్పించాలని ఎంపీడీవో పరమేశ్వరరెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ ఆయా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారాలను ముగించాలని కోరారు.

విద్యుత్ లేక తాగునీటికి కటకటా..

నిమ్మనపల్లి, మే 10: విద్యుత్ ఫోల్‌పై చెట్టుకొమ్మపై పడడంతో రెండురోజులుగా తాగునీరు లేక రెండు రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నిమ్మనపల్లె పంచాయతి గూడుపల్లె గ్రామస్థులు వాపోయారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రెండురోజుల క్రితం జూనియర్ లైన్‌మ్యాన్ మహమ్మద్ వానీష్ గ్రామానికి వచ్చి విద్యుత్ లైన్‌పై ఉన్న కొమ్మలను తొలగించే క్రమంలో కత్తిరించిన కొమ్మ విద్యుత్ లైన్‌పై పడడంతో ఫోల్ విరిగి పోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేక దాదాపు 60కుటుంబాలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు 16 విద్యుత్ కనెక్షన్ కింద ఉన్న బోర్ మోటర్లు కూడా పని చేయట్లేదని తెలిపారు. అంతే కాకుండా వైర్లు కింద పడి వేలాడుతుండడంతో గ్రామానికి దారి కూడా లేకుండా పపోయిందని గ్రామస్థులు తెలిపారు. కరెంట్ రెండురోజులుగా లేదని విద్యుత్ అధికారులకు తెలిపినా సరైన సమాధానం లేదని తెలిపారు.


గూడుపల్లెలో నేలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు, స్తంభం

దీనిపై సంబందిత జూనియర్ లైన్‌మెన్ మహమ్మద్ వానీష్‌ను వివరణ కోరగా లైన్‌లపై ఉన్న కొమ్మలను కొట్టే క్రమంలో విద్యుత్ స్థంభం మీద వాలిందని దాన్ని మార్చేందుకు సమయం పడుతుందని సమాధానం ఇచ్చారు.

ఎన్నికల డ్యూటీలకు వెళ్లే సిబ్బందికి ఆర్టీసీ సర్వీసులు

మదనపల్లె అర్బన్,మే 10: ఈనెల 13న నిర్వహించే ఎన్నికలకు డ్యూటీకి వెళ్లే సిబ్బందికి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టీసీ వన్‌డిపో మేనేజరు వెంకటరమణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బికొత్తకోట నుంచి 4 గంటలకు బయలుదేరి బి.కొత్తకోట, ములకలచెర్వు, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, రాయచోటి, రాజంపేటకు బస్సు వెళుతుందన్నారు. అలాగే మదనపల్లె- రైల్వే కోడూరు వయా తిరుపతికి మదనపల్లెలో 4గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. మదనపల్లె- రాజంపేటకు వయా రాయచోటికి మదనపల్లె నుంచి 4.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. ఈ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కలిపించామన్నారు. ఇందుకోసం అన్‌లైన్‌లో గానీ, మదన పల్లె బస్టాండ్ కౌంటర్ వద్దకానీ టికెట్లు బుకింగ్ చేసుకోనే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామాల్లో కర్ణాటక మద్యం జోరు..!

గుర్రంకొండ, మే 10:ఎన్నికల గడువు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో కర్ణాటక మద్యం జోరందుకుంది ఎన్నికల పోలింగ్ తేది దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీల రాజకీయ నాయకులు ప్రచారాలను చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచారాలకు వచ్చే కార్యకర్తలకు మద్యం పంపిణీ తప్పని సరిగా మారింది. మద్యం దుకాణాలను సాయంత్రం 7 గంటలలోపే మూసేస్తుండడంతో ఇదే అదునుగా భావించిన కొందరు కర్ణాటక మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఘనంగా పీవీ రావు జయంతి


పీవీ రావుకు నివాళులు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

పీలేరు, మే 10: మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు 75వ జయంతిని శుక్రవారం పీలేరులోని ఆ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు సుభాష్ కుమార్, జెట్టి మల్లిఖార్జున, ధరణీకుమార్ మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం పోరాడడమే కాకుండా కొన్ని రాజకీయ పార్టీలు చేసిన ఎస్సీల ఏ, బీ, సీ, డీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో విజయం సాధించారన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం తన ఐఏఎస్ పదవిని తృణప్రాయంగా వదులుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఆయన అందించిన పోరాట స్ఫూర్తితో దళితుల ఐక్యత కోసం మాలమహానాడు పనిచేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లూరు రవీంద్ర, గట్టప్ప, ప్రభుతేజ, ఆనంద్, నాగేంద్ర, రెడ్డప్ప, యల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో దొంగలు పడ్డారు

యార్డు పైకప్పు రేకులు, తలుపులు మాయం


వాల్మీకిపురంలోని టి.సాకిరేవుపల్లెలో డంపింగ్‌యార్డు దుస్థితి

వాల్మీకిపురం, మే 10: దోచుకోవడానికి కాదేదీ అనర్హం.. వాల్మీకిపురం మండలంలోని టి.సాకిరేవుపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డుకు గుర్తు తెలియని వ్యక్తులు గుండు కొట్టేశారు. గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ నిమిత్తం నిర్మించిన డంపింగ్ యార్డు ఏదో శిథిలం అన్న చందంగా తయారైంది. గ్రామ సమీపంలో నిర్మించిన డంపింగ్ యార్డులో చెత్త సేకరణ ఎలా ఉన్నా అక్కడ అసాంఘిక కార్యక్రమాలకు, నిత్యం మందుబాబుల అడ్డాగా మారిపో యిందన్న విమర్శలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా డంపింగ్ యార్డు భవనాలు పూర్తిగా గుండు కొట్టేశారు. యార్డుపై కప్పు రేకులు, తలుపులు, కిటికీలు తదితరం మొత్తం మాయ మయ్యాయి. ప్రభుత్వ ఆస్తులకే రక్షణ లేకుండా పోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో సుధాకర్‌రెడ్డిని వివరణ కోరగా టి.సాకిరేవుపల్లె డంపింగ్ యార్డు పరిశీలించి తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. యార్డు ప్రాంతంలో జరుగుతున్న కార్యకలాపాలపై కూడా నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. అలాగే యార్డు వద్ద రేకులు, తలుపులు, కిటీలు ఎత్తుకెళ్లిన వారిపై కూడా చట్టరీ త్యా తప్పక చర్యలు ఉంటాయన్నారు. గ్రామస్థులు కూడా సహకరించి సమాచారం తెలియజేయాలని కోరారు.

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

- బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజంపేట, మే 10 : కేంద్రంలో ప్రధాని నరేం ద్రమోదీని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడును గెలిపించు కుంటే డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట మండలం మందరం రాచపల్లెలో టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట పార్లమెంటు బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్‌తో కలిసి ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పలువురికి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడు తూ వైసీపీ దుర్మార్గపు రాజకీయాలకు ఇక తెరపడినట్లే నన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పి ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు నరకం చూపించారన్నారు. దౌర్జ న్యాలు, ఇసుక దోపిడీ, ల్యాండ్ మాఫియాలు, మద్యం మాఫియా ఇలా రాష్ట్రాన్ని మాఫియా రాజ్యంగా మార్చి వేశారన్నారు. జగన్ తరువాత రాష్ట్రాన్ని లూటీ చేసిన ఘన రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికే దక్కుతుందన్నారు. తమ సోదరుడు సుగవాసి బాల సుబ్రమ ణ్యంను గెలిపిస్తే రాజంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతారన్నారు. రాజంపేట బీజేపీ పార్ల మెంటు అధ్యక్షుడు సాయిలోకేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు, జనసేన పార్టీ పార్లమెంటు నాయకులు శ్రీనివాసరాజు, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, టీడీపీ మహిళా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకు మారి, పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు వాణి పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్

ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించండి


ఎన్‌డీఏ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తున్న బీజేపీ సీనియర్ నేత నరసింహారెడ్డి తదితరులు

పెద్దమండ్యం, మే 10: సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను సమష్టి కృషితో గెలిపించాలని రాష్ట్ర బీజేపీ సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, పార్లమెంటరీ ప్రధాన ప్రచారకర్త నల్లారి నీరూప్ కుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. పెద్దమండ్యం మండలంలో శుక్రవారం మండల టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బసు ప్రయాణ సౌకర్యం కల్పిస్తారన్నారు. టీడీపీ మేనిఫెస్టో అంశాలను ఇం టింటికి వెళ్లి ప్రజలకు అందజేలన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. వెబ్ కెమెరాలు, కేంద్ర బలగాలు పర్యవేక్షణలో పోలింగ్ సరళిలో సాగుతుందన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు జి. వెంకటరమణ, మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనసేన అధ్యక్షుడు శంకర, బీజేపీ మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా(చిలిపి) మాజీ సర్పంచ్ వేమయ్య, నాయకులు చల్లపల్లి భాస్కర్‌రెడ్డి, వేంపల్లి రఫీ, విశ్వనాధరెడ్డి, సిద్దవరం ప్రసాద్, నారా శ్రీనివాసులు, గంగాధర, దత్తాత్రేయరెడ్డి, నాగేశ్వర, ఆస్రఫ్, రాజు, వినోద్‌కుమార్, జరీనా, మహే శ్వర, సయ్యద్‌షావలి, చలపతి, శేషాద్రి, సాంబ, కాలేషా, గల్లా నారాయణ, మహేంద్ర, ఖాదర్‌బాషా టీడీపీ, జనసేన బీజేపీ మండల సమన్వయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో నాటుకుపోయిన సూపర్‌సిక్స్ పథకాలు


ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

కలకడ, మే 10: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల్లో నాటుకుపోయినట్లు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లి, కురవపల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహించి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రిగా తన హయంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళిన రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరుడు పీలేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో నాయకులు శ్రీనివాసులురెడ్డి, దామోదర్‌రెడ్డి, తిమ్మయ్య, బాలాజీగౌడ్, నాగయ్య పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట


చంద్రబాబు ప్రవేశపెట్టిన ముస్లీం మైనారిటి మేనిఫెస్టో విడుదల చేస్తున్న ముస్లీం మతపెద్దలు

మదనపల్లె టౌన్, మే 10: ఏరాష్ట్రంలో లేని విధంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తూ మేనిఫెస్టో విడుదల చేశారని కూటమి అభ్యర్థి షాజ హాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుభాష్‌రోడ్డులోని ఆయన నివాసం వద్ద ముస్లీం మత పెద్దలతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ముస్లీంలకు 4శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారన్నారు. ముస్లింలకు 50 ఏళ్లకే రూ.4వేల పింఛన్ మంజూరు చేస్తారన్నారు. హజ్‌యాత్రకు వెళ్ల వారికి ప్రతి ఒక్కరికి రూ.లక్ష, దుల్హన్ పథకం కింద ఎలాంటి షరుతులు లేకుండా రూ.లక్ష ఆర్థికసహాయం, విద్యార్థులకు విదేశీ విద్య పథకం కింద ఏడాదికి రూ.15లక్షల ఆర్థిక సహాయం, పేదవారికి వడ్డీ లేకుండా రూ.5లక్షల రుణం, విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం చేస్తారన్నారు. అంతే కాకుండా వైసీపీ ప్రభుత్వ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును చంద్రబాబు రద్దు చేస్తారన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ఉద్యోగావకాశాలు


తంబళ్లపల్లెలో ప్రచారం చేస్తున్న జనసేన, టీడీపీ నాయకులు

తంబళ్లపల్లె, మే 10: ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన కూటమి ప్రభుత్వం ఏర్పాటు తోనే సాధ్యమవుతుందని జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఆన్‌ఎన్ తాండా పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరించారు. రాష్ట్రం అన్ని విధాలా అభి వృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకు లు మధుసూధన్, లక్ష్మీపతి, శ్రీనివాసులు, మారుతి, ప్రసాద్, రెడ్డప్ప, రాజన్న, లక్ష్మన్న, రాజశేఖర్, విశ్వనాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె, మే 10: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో 2024-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీఐలో రెండేళ్ల వ్యవధి గల ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్లు ఉన్నట్లు తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తుకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులు జూన్ 10వ తేదీ లోగా ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో కానీ, ఐటీఐలో నేరుగా కానీ రిజిస్టర్ చేసుకోవచ్చునన్నారు. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు తప్పకుండా జూన్ 10లోగా తమ ఒరిజినల్ విద్యార్హత ధృవపత్రాలు తీసుకువెళ్లి స్థానిక ఐటీఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

ఓటుతో వైసీపీకి బుద్ధి చెబుదాం


ములకలచెరువు రోడ్‌షోలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మే 10: ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, ప్రశాంత తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని నిర్మించుకుందామని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ హైస్కూల్ నుంచి బస్టాండు సర్కిల్, ఆర్టీసీ బస్టాండు మీదుగా పెట్రోల్ బంకు వరకు శుక్రవారం జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో తనను, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పూల నాగరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోతుల సాయినాథ్, టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, నియోజకవర్గ టీడీపీ నేత మంత్రి గిరిధర్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, నియోజవర్గ అధ్యక్షుడు చెన్నకిష్టా, పాల్గొన్నారు. ములకలచెరువులో శుక్రవారం జరిగిన కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి రోడ్‌షోలో జనప్రభంజనం కన్పించింది. టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా అధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షో సక్సెస్ కావడంతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది.

అంకిరెడ్డిపల్లెలో వలంటీర్ కుటుంబ సభ్యులు టీడీపీలో చేరిక

పెద్దతిప్పసముద్రం, మే 10:మండలంలోని అంకిరెడ్డిపల్లెలో టీడీపీ యువనాయకుడు రమేష్‌రెడ్డి, రామచంద్ర, శ్రీరాంరెడ్డి, వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డిల ఆద్వర్యంలో అంకిరెడ్డిపల్లె వలంటీర్ కుటుంబీకులైన గిడ్డంరెడ్డి వెంట్రమణారెడ్డి, ముత్యాలరెడ్డి, తోకల టైగర్ రామిరెడ్డిలు టీడీపీలో చేరారు. వారికి తంబళ్లపల్లె నియోజకవర్గ కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ పోతుల సాయినాథ్, మొలకలచెరువు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓబులేసు, పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న టీడీపీ నేత కల్పనారెడ్డి తదితరులు

కురబలకోట/బి.కొత్తకోటలో: కురబలకోట, గౌడ సానిపల్లె, ఆర్సీకురవపల్లె, వనంరెడ్డిగారిపల్లె గ్రామాల్లో టీడీపీ నేత కల్పనారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తంబళ్లప ల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, మండల కన్వీనర్ వై.జి.సురేంద్ర, పార్లమెంటరీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాషా పాల్గొన్నారు.తంబళ్లపల్లె కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి గెలుపుకోసం ఆయన సతీమణి కల్పనారెడ్డి బి.కొత్తకోటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు కుడుం శ్రీనివాసులు, కనకంటి ప్రసాద్, గంజిమోహన, బంగారు వెంకట్రమణ ఉన్నారు.

ఎర్రచందనం స్మగ్లరుగా రూ.వేల కోట్లు సంపాదించారు. జైలుకూ వెళ్లారు. అయితేనేం.. ఆ సొమ్మునే వైసీపీ రాజకీయాల్లో పెట్టుబడిగా పెట్టారు. అధికారంలోకి వచ్చాక చిత్తూరులో ఎమ్మెల్యేని కాదని, ఈయనే పవర్ సెంటరుగా మారారు. అధికారం అండగా.. తన సంపాదనను మరింత పెంచుకున్నారు. 12 ఎర్రచందనం కేసులున్న ఆయన్ను శాసనాలు చేసే చట్టసభకు పంపాలని వైసీపీ నిర్ణయం తీసుకుంది. ఎర్ర స్మగ్లరు అయినా.. ఎన్ని విమర్శలు వచ్చినా.. ప్రజలు ఏమనుకుంటారోనన్న భావనా లేకుండా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. విజయానందరెడ్డి నేపథ్యం.. ఈ ఐదేళ్లలో ఆయన అనుచరుల ఆగడాలు చూసిన చిత్తూరు ప్రజలు ఇతనా మా ఎమ్మెల్యే అభ్యర్థి అని విస్తుపోతున్నారు.

- ఆంధ్రజ్యోతి, చిత్తూరు

ఎర్రచందనం స్మగ్లర్‌కి ఓటెందుకెయ్యాలి?



చిత్తూరు వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డిపై ప్రజల్లో చర్చ

పీలేరు, రాజమండ్రి సెంట్రల్ జైలులో గడిపిన నేర చరిత్ర

'ఎర్ర'ధనమే పెట్టుబడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైనం

అన్నిరకాల అక్రమ వ్యాపారాల్లో అనుచరుల హల్‌చల్

అనుచరులతో లాటరీ నిర్వహణ

వైసీపీ వచ్చిన కొత్తలో పార్టీ కోసం కష్టపడినవారికి లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో లాటరీ నిర్వహణను పూర్వ ప్రజాప్రతినిధి, విజయానందరెడ్డి వర్గానికి చెందిన ఇద్దరికి అప్పగించారు. లాటరీ ద్వారా వచ్చిన సొమ్మును ఇద్దరి అనుచరులు సుమారు 40 మంది నెల నెలా పంచుకునేవారు.

పేకాట స్థావరాల నిర్వహణ

గుడిపాల మండలానికి చెందిన ఓ వైసీపీ నేత పేకాట క్లబ్ నిర్వహించి రూ.లక్షలు సంపాదించారు. అలాగే నగరంలోని ద్వితీయ శ్రేణి నాయకులు శివారు ప్రాంతాల్లో పేకాట స్థావరాలను ఏర్పాటు చేసుకుని స్థాయికి తగినట్లు సంపాదించుకున్నారు. వీరందరికీ పోలీసుల నుంచి ఇబ్బందులు లేకుండా విజయానందరెడ్డి, పూర్వ ప్రజాప్రతినిధి రక్షణ కల్పించేవారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థి అనుచరులపై దాడి

టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అనుచరుల్లో ముగ్గుర్ని ఇటీవల అర్ధరాత్రి విజయానందరెడ్డి అనుచరులు దాడి చేశారు. వారి నుంచి డబ్బుల్ని లాక్కున్నారు. పోలీసులు కూడా బాధితుల మీదే కేసు పెట్టారు.

ఇదీ విజయానంద ప్రస్థానం

లారీ డ్రైవర్‌గా మొదలై..

నేనూ ఒకప్పుడు మీలాగే డ్రైవర్‌ని. డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు.

- ఇటీవల ఆటో డ్రైవర్ల సమావేశంలో వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. సామాన్య కుటుంబం నుంచి లారీ డ్రైవరుగా జీవితాన్ని ప్రారంభించారని అనుకోవాలి. ఇలా లారీ డ్రైవర్లుగా ఉన్న వాళ్లు తమ కష్టంతో తర్వాత యజమానులు అయి ఉండొచ్చు. కానీ, రూ.వేల కోట్ల ఆస్తిపరులు కాలేదు.. కాలేరు. విజయానందరెడ్డి మాత్రం కాగలిగారు. ఇందుకు ఆయన ఎంచుకున్న మార్గం ఎర్రచందనం అక్రమ రవాణా.

కాంగ్రెస్ హయాంలో 'ఎర్ర' స్మగ్లింగ్

విజయానందరెడ్డిపై వివిధ పోలీసు స్టేషన్లలో 2014వ సంవత్సరంలో 12 ఎర్రచందనం కేసులు నమోదయ్యాయి. దీంతో ఎర్ర చందనం స్మగ్లరుగా ఆయన పేరు బయటకొచ్చింది. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లపాటు కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఆ సమయంలోనే అధికారం అండగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా జోరుగా సాగించినట్లు విమర్శలున్నాయి. అప్పటికే 'ఎర్ర' ధనాన్ని విపరీతంగా పోగేసుకున్నారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని రిజర్వుడు నియోజకవర్గాలకు, మరికొందరు అభ్యర్థులకు ఆర్థిక సాయం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో విజయానందరెడ్డి గురించి రాజకీయంగా చర్చ జరిగింది.

టీడీపీ హయాంలో సెంట్రల్ జైలుకు..

2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపింది. అలా చిత్తూరుకు సంబంధించి విజయానందరెడ్డిపై ఆ ఏడాదిలోనే వివిధ పోలీసు స్టేషన్లలో 12 కేసులు నమోదయ్యాయి. చిత్తూరు వన్‌టౌన్‌లో 3, కేవీపల్లె, బంగారుపాళ్యంలో రెండేసి, పీలేరు, గుడిపాల, పెనుమూరు, ఎస్‌ఆర్‌పురంలలో ఒక్కోటి చొప్పున కేసులున్నాయి. అలాగే 2014 ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణాకు సంబంధించి ఇంకో కేసు కూడా ఉంది. ఆ తర్వాత పీలేరు సబ్ జైలులో, కడప సెంట్రల్ జైలులో కొన్నాళ్లు, రాజమండ్రి సెంట్రల్ జైలులో సుమారు ఆరు నెలలు గడిపారు.

వైసీపీ వచ్చాక పవర్ సెంటర్‌గా..

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక విజయానందరెడ్డి చిత్తూరులో పవర్ సెంటర్‌గా మారారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉన్నా.. అధికారులంతా ఆయన మాటే వినేలా సెటప్ చేసుకున్నారు. ఎమ్మెల్యేకు పవర్ లేకుండా చేసి ఆయనకు వ్యతిరేకవర్గంగా మారారు. మూడేళ్ల కిందట చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో పూర్వ ప్రజాప్రతినిధి, ఓ కార్పొరేషన్ ఛైర్మన్‌తో కలిసి దౌర్జన్యంగా కార్పొరేటర్లను ఏకగ్రీవాలు చేసుకోవడంలో చొరవ చూపారు. వీరికి అప్పటి పోలీసు అధికారులు సహకరించి నామినేషన్లు వేసిన ప్రత్యర్థులను బెదిరించారు. 50 డివిజన్లలో 36 చోట బెదిరింపులు, దొంగ సంతకాలు, నామినేషన్ పత్రాలు చించేయడం.. వంటి దుశ్చర్యలతో ఏకగ్రీవం చేసుకున్నారు.

ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా..

2024 ఎన్నికల్లో పోటీ చేయాలన్న ప్రణాళికతో గత ఐదేళ్లుగా ఆయన చిత్తూరులో రాజకీయాలు నడిపారు. స్థానికంగా ఎమ్మెల్యే ఉన్నప్పటికీ పార్టీ పరంగా ఈయనకే సహకారం అందింది. దీనికి సామాజికవర్గం ఓ కారణమన్న విమర్శలున్నాయి. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పదవీ వచ్చింది. ఇక, 'ఎర్ర' ధనంతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపారుల్ని ఆకట్టుకునేందుకు మార్కెట్‌కు గేటు ఫీజును చెల్లించడం, నియోజకవర్గంలో ప్రజలకు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. అనుకున్నట్లుగానే ఇప్పుడు చిత్తూరు అసెంబ్లీకి వైసీపీ అభ్యర్థిగా మారారు. ఎర్రచందనం స్మగ్లర్‌కి వైసీపీ టిక్కెట్ ఇచ్చిందన్న విమర్శలు విపక్షాల నుంచి వినిపిస్తున్నాయి.

విజయానందరెడ్డిపై 12 ఎర్రచందనం, ఒక మద్యం అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. వీటిని ఆయన నామినేషన్ సందర్భంగా తన అఫిడవిట్‌లోనూ చూపారు. ఇవన్నీ 2014లో నమోదైనవే.

1. పీలేరు పోలీస్ స్టేషనులో 39/2014 ఎఫ్ఐఆర్ నెంబరుతో ఒక కేసు నమోదైంది.
2. జీడీనెల్లూరు స్టేషనులో 33/2014 నెంబరుతో..
3, 4. కేవీపల్లె స్టేషనులో 77/2013, 3/2014 నెంబర్లతో రెండు కేసులు
5, 6. బంగారుపాళ్యం స్టేషనులో 35/2014, 74/2014 రెండు కేసులు
7, 8, 9. చిత్తూరు వన్ టౌన్ స్టేషనులో 73/2014, 75/2014, 101/2014 మూడు కేసులు
10. పెనుమూరు స్టేషన్‌లో 58/2014 నెంబరుతో
11. గుడిపాల స్టేషన్‌లో 86/2015 ఎఫ్ఐఆర్ నెంబరు
12. ఎస్ఆర్‌పురంలో 78/2014 నెంబరుతో
13. హైదరాబాదులోని సీఐడీ స్టేషనులో 51/2014 మద్యం అక్రమ రవాణా కేసు నమోదైంది.

● మరెన్నో అక్రమాలు

సొంత పార్టీ నేతనే అరెస్టు చేయించారని..!

చిత్తూరు నగరంలోని 50 డివిజన్లలో ఐదారుగురే కర్ణాటక మద్యాన్ని విక్రయించాలని అప్పటి ఓ ప్రజాప్రతినిధితో కలిసి రెండేళ్ల కిందట తీర్మానించారు. వీరి మాటను కాదని విక్రయించే వారిపైకి పోలీసులను దించుతారు. ఇలా అధికారపార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ కర్ణాటక నుంచి మద్యం తీసుకొస్తుండగా, గంగవరం సమీప రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. అతడిని పోలీసులు పట్టుకోవడం వెనుక విజయానందరెడ్డి హస్తం ఉందని విమర్శలు వచ్చాయి.

ఇసుకలో దండుకుని..

వైసీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఇసుక తవ్వకాలను ప్రైవేటు సంస్థకు అప్పగించింది. అప్పట్లో విజయానందరెడ్డి జీడీనెల్లూరు మండలం నందనూరు రీచ్‌ను తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన దానికంటే అధికంగా ఇసుకను తవ్వేశారు. వందలాది టిప్పర్లతో చెన్నై, బెంగుళూరుకు ఇసుకను అక్రమంగా తరలించారు. రూ.కోట్లు వెనకేసుకున్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలో అనుచరుల పాత్ర

చిత్తూరు నగర శివారులోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలకు వైసీపీ ప్రజాప్రతినిధి, విజయానందరెడ్డి అనుచరులు పట్టాలు తయారుచేసి విక్రయించారు. ఇలా మురకంబట్టు, దొడ్డిపల్లె, ప్రశాంత్‌నగర్, బోడికొండ తదితర ప్రాంతాల్లో ఫోర్జరీ పట్టాలు సృష్టించి ఒక్కో ఇంటి స్థలాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అమ్ముకున్నారు. ఇటీవల ఓ మహిళకు చెందిన ఇంటి స్థలాన్ని విజయానందరెడ్డి అనుచరుడు ఆక్రమించుకుని.. వారు కట్టిన గోడను కూల్చేశాడు.

ఏం చేశారు?

2019లో వైసీపీ గెలిచాక పూర్తి స్థాయి రాజకీయ నాయకుడిగా మారిపోయిన విజయాందనరెడ్డి ఆర్టీసీ వైస్ ఛైర్మెన్ పదవి తెచ్చుకున్నారు. కానీ, చిత్తూరు బస్టాండును అభివృద్ధి చేయలేదు. కొత్త రూట్లకు బస్సుల్ని వేయలేదు.

విజయానంద ఇంటికి జగన్

2018లో జిల్లాలో విపక్ష నేతగా పాదయాత్ర చేసిన జగన్.. ఎస్ఆర్‌పురంలోని విజయానందరెడ్డి ఇంటికి వెళ్లారు. జగన్‌తో ఆయనకున్న సంబంధాలకు ఇదో నిదర్శనం. అందుకనే ఎర్రచందనం అక్రమ రవాణా కేసులున్నా ఆయనకు టికెట్ ఇచ్చారని అంటారు.

మంత్రులూ రావాల్సిందే

2019 తర్వాత కొందరు మంత్రులు చిత్తూరుకు వస్తే విజయానందరెడ్డి ఇంటికి వచ్చేవారు. అలాంటి వారిలో అటవీశాఖ మంత్రి కూడా ఉండటం గమనార్హం. తొలినాళ్లలో జిల్లాకు చెందిన ఓ మంత్రినైతే ఆయన జేబులో మనిషిగా చెప్పుకొనేవారు.

ఎట్టెట్టా

ఓటు ధర పెంచలా..!

వైసీపీ అధికారంలోకి వచ్చాక కరెంటు, ఆర్టీసీ చార్జీలు బాదేశారు. నిత్యావసరాల ధరలు మండిపోతున్నాయి. మరి, ఓటు ధర మాత్రం పెంచలా.. ఇదీ పలువురు ఓటర్ల మాట. మైకుల ముందు ఎవరెన్ని నీతి మాటలు చెప్పినా.. ఓటర్లకు అభ్యర్థులు డబ్బులు పంచడం.. వారు తీసుకోవడం అనేది బహిరంగ రహస్యంగా మారింది. జిల్లాలో 2019 ఎన్నికల సమయంలో పంపిణీ చేసిన మొత్తాన్నే ఈసారీ పంచుతున్నారు. దీంతో అన్ని ధరలు పెరిగిన నేపథ్యంలో ఓటు ధర ఎందుకు పెరగలేదని చర్చించుకుంటున్నారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

'మందు' జాగ్రత్త



మందుబాబులు ముందే జాగ్రత్త పడ్డారు. పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకుని శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. దీంతో శుక్రవారమే ప్రభుత్వ మద్యం దుకాణాలకు ఎగబడ్డారు. ఈ రెండు రోజుల సరిపడా బీర్లు, మద్యం బాటిళ్లు తీసుకెళ్లారు. దీంతో చిత్తూరు నగరంలోని అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో శుక్రవారం మధ్యాహ్నానికే స్టాకు అయిపోయింది. దీంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎలైట్ దుకాణం మీద పడ్డారు. అక్కడ వారికి అవసరమైన బ్రాండ్లు లేకపోయినా ఉన్నవాటితో అడ్జస్ట్ అయి తీసుకెళ్లారు. దీంతో ఎలైట్‌లోనూ కాసేపటికే మద్యం ఖాళీ అయిపోయింది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి




రివర్స్ గేర్

ఊర్లే రెక్కలు రాలగొట్టేలా వుండారే!

'హోరే ముండెల్లి వోణ్ణి ఆపండ్రా..' అని కార్యకర్తల్ని తోలతా వుండారంట ఆ పార్టీ వోల్లు. 'ఇటుమంటోల్లే మన ఫ్యాను రెక్కలు రాలగొట్టేలా ఉండారే..' అనేసి తెగ గాబరా పడిపోతా వుండారంట. అసలే కరంటు కోతలు. ఫ్యాను పైన ఫ్యాన్లు తిరగడం ల్యా. ఒకటే ఉక్కపోత. ఈ తిరగని ఫ్యాన్లు బయపెడతా వుండాయి అదికారపెచ్చమోల్లని. ఈ పంపకాలు గతి తప్పి, ఎన్నికల్లో గూడా రెక్కలు ఊడతాయేమోన్న బయం పట్టేసుకుండాది. ఇప్పుడు పంపకాలు జోరుగా సాగతా వుండాయి గదా. మూటలకు మూటలు దిగిపోయి ఓటరుకు నాలుగు ఎయ్యిలు పంచేవని జోరుగా సాగతా వుండాది. అంతా బాగానే ఉండాదిగానీ, పంపకాలకోసరం కాసులు అప్పగించిన నమ్మకస్తులు కొందరు తప్పతాగి రాత్తిరేల ఈదిల్లో పడి, ఎక్కడబడితే అక్కడ తిరగతా వుండారంట. వోల్లకి అప్పగించిన ఏరియా గాకుండా ఇంగో ఏరియాలో తిరిగేస్తూ తెలిసినోల్లు కనిపిస్తే సాలు.. మూటలిప్పి కాసులు పంచేస్తావుండారంట. ఆ పంపకాలు జేస్తున్న మనిసి, తమ ఈదికి లేదా వార్డుకు కేటాయించిన వ్యనిసని అప్పటికే గుర్తించేసిన అసలైన ఈదిలోని జనం పోలోమంటా గొడవకు దిగిపోతా వుండారు. బేస్తవారం రేత్తిరి ఇట్టాంటిదే గొడవ జరిగింది కుప్పం మున్సిపాలిటీలో. కొత్తపేట ఏరియాలో ఎక్కడో డబ్బులు పంచాల్సిన మనిషి, మొందు ఫుల్లుగా కొట్టేసి ఇంకెక్కడో తేలి పంపకాలు మొదులు పెట్టేసినాడంట. ఇది తెలుసుకున్న ఈ ఏరియాలోని జనం తిరగబడినారంట. గొడవ గొడవ అయిపొయ్యింది. అనాక సంగతి తెలుసుకున్న అటుమంటి పంపకాల్లోనే ఉన్న పార్టీవోల్లెవురో గొడవ జరగతా వుండే చోటుకు ఎల్లి, మన మందు వీరుడిని ఎనక్కి తీసుకొచ్చేసినారంట. 'మీరేం కంగారు పడబాకండి. మీ కాసులు మీకు చేర్చే బాధ్యత మాది.' అని జనానికి సర్దిచెప్పేసరికి వాల్ల తల ప్రాణం తోకకొచ్చిందంట. ఇంగ అప్పటికే పంపకాలు జరిగిపోయిన కాసులు ఎవరు తీసుకున్నారో తెలీక సతమతమైపొయ్యినారంట. ఎవరిని అడిగితే ఏ గొడవకొస్తారోనని బయటపడి, పోతేపొయ్యినాయి కాసులు, మానం మిగిలితే అంతే జాలు..' అనేసి ఎనక్కొచ్చేసినారంట.

- కుప్పం



● నోట్ దిస్ పాయింట్

ఓటర్లకు డబ్బులు పంచితే..

ఓటర్లను తమవైపు తిప్పుకొనేందుకు అభ్యర్థులు డబ్బు ఎరగా వేస్తారు. ఇలా చేస్తే ఐపీసీ 171 (హెచ్) కింద చర్యలు ఉంటాయి. అధికారులకు లంచం రూపంలో డబ్బులు ఇచ్చినా, ఓటర్లకు డబ్బులు పంచినా ఐపీసీ 171(బి) సెక్షన్ కింద చర్యలు తీసుకుంటారు.



బెదిరిస్తే కేసే

ఓటర్లను ఒత్తిడికి గురిచేయడం, బెదిరించడం తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇలా చేసినట్లు రుజువైతే బాధ్యులపై ఐసీపీ 171(సి) చట్టం కింద కేసు నమోదు చేస్తారు.

కానుకల పంపిణీ నేరం

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ కానుకలు పంపిణీ చేయడం నేరం. విందులు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఐపీసీ 171 (ఇ) చట్టం కింద శిక్షార్హులవుతారు.



మద్యం సరఫరా చేస్తే..

ఎన్నికలంటే డబ్బు తర్వాత గుర్తుకొచ్చేది మద్యం. నిబంధనల ప్రకారం ఓ వ్యక్తి మూడు సీసాలకు మించి మద్యం తీసుకెళ్లడం నేరం. అలా భారీమొత్తంలో మద్యం తీసుకెళ్తూ పట్టుబడివారిపై అబ్కారీ చట్టం 1968 సెక్షన్ 34(ఏ) కింద కేసు నమోదు చేస్తారు. దీనికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు శిక్ష, రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.




- చిత్తూరు కలెక్టరేట్

ఆదర్శం

ప్రభుత్వ భవనాలకన్నీ వారి స్థలాలే

● వితరణగా అందించిన బీవీరెడ్డి కుటుంబం

పులిచెర్ల మండలంలో బీవీ రెడ్డి కుటుంబం.. దాన ధర్మాలకు చిరునామాగా పేరు గడించింది. మండల కేంద్రంలోని తహసీల్దారు.. ఎంపీడీవో కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వాసుపత్రి, గ్రామ పంచాయతీ భవనం, టెలికం కార్యాలయం తదితర భవనాలకు వీరు స్థలాలను విరాళంగా అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించాక ఫర్నిచర్‌నూ ఇచ్చారు. సదుం మండలం బూరగమంద నుంచి అనేక ఏళ్ల క్రితం తన కుటుంబంతో బి.వెంకట్రామిరెడ్డి (బీవీరెడ్డి) పులిచెర్లకు వచ్చి స్థిరపడ్డారు. నూనెమిల్లును ఏర్పాటుచేసి రైతులకు దగ్గరయ్యారు. అనంతరం చాక్లెట్లు తయారుచేసే న్యూట్రిన్ ఫ్యాక్టరీని ప్రారంభించి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. బీవీరెడ్డి పెద్ద కుమారుడు సురేంద్రనాథరెడ్డి హయాంలోనే ప్రభుత్వ భవనాలకు స్థలాలను విరాళంగా అందజేశారు. సురేంద్రనాథరెడ్డి పెద్ద కుమారుడైన మధుసూదన్‌రెడ్డి పారిశ్రామికవేత్తగా కొనసాగుతూ మండల రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. టీడీపీలో కొనసాగారు. 1989లో పులిచెర్ల సింగిల్ విండో ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1996లో ఎంపీటీసీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై.. ఎంపీపీగా పనిచేశారు. 2002లోనూ ఎంపీపీ బాధ్యతలు నిర్వహించారు. 2007లో ఎల్లంకివారిపల్లి ఎంపీటీసీ సభ్యుడిగా గెలుపొందారు. శిథిలావస్థలోని దేవళంపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మధుసూదన్‌రెడ్డి పునర్నిర్మించారు. 2021 డిసెంబర్ 5న మధుసూదన్‌రెడ్డి మృతి చెందారు.



మధుసూదన్‌రెడ్డి

- కల్లూరు